టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-చిట్యాలటౌన్

టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పట్టణకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొప్పని యాదయ్య , ప్రధాన కార్యదర్శిగా ఏశమళ్ళ నాగయ్య, ఉపాధ్యక్షులుగా రంగా రామలింగయ్య , వీసం స్వరూప రాణి , కోశాధికారిగా కుర్రే శ్రీనివాసులు, మహాసభల ప్రతినిధులుగా దాసరి శ్రీరాములు, ఎన్.శ్రీధర్,అశ్రఫ్ అలీ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా పగిడిపాటి నరసింహ, పరిశీలకులుగా నర్ర శేఖర్ రెడ్డి వ్యవహరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ పాఠశాలకు 10వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలంలోని తక్కెలపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాసుల కోసం మాజీ సర్పంచ్ గుండు నరేందర్ శుక్రవారం 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించేందుకు ఈ సహాయం చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మకమైన నాణ్యమైన విద్య అందుతుందని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి పాఠశాలను బలోపేతం చేయాలన్నారు. డిజిటల్ క్లాస్ ద్వారా విద్య బోధన మరింత సులభంగా జరుగుతుందని, విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతంకు తనవంతు సహకారం అందిస్తానన్నారు.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సారధ్యంలో...

భారత రాజ్యాంగం అమల్లోకి తెచ్చుకున్నాం



నల్లగొండ



నల్లగొండ

- రెండు రోజుల్లోనే రెండు మానవీయ పథకాలు
- కలెక్టర్ హరి చందన దాసరి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నా మని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి తెలిపారు. 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రం లో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాకం ఆవిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన అమరవీరులకు, భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగవేత్తలకు ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి తెలియజేస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నానని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో భాగమైన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందరమ్మ ఇల్లు, చేయుత పథకాల అమలు కొరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 5,27,492 దరఖాస్తులు వచ్చాయని, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేశామని తెలిపారు. నూతన ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు మానవీయ పథకాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషం మని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించుకున్నామన్నారు. డిసెంబర్9వ తేదీన ప్రారంభించిన ఈ మహాలక్ష్మి పథకంలో ఇప్పటి వరకు 39,77,469 మంది మహిళలుఉచితంగా ప్రయాణించారని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు, సదుపాయాల విషయంలో ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా రూ. 5లక్షల నుండి రూ.10 లక్షల రూపాయల వరకు పెంచటం జరిగిందిన్నారు. ఇందుకుగాను రూ.63 కోట్ల 34 లక్షలు ఖర్చు చేశారన్నారు. జిల్లాలో రైతులకు పంట పెట్టుబడి సహాయం క్రింద 2023-24 యాసంగి సీజన్ లో 3,12, 688 మంది రైతులకు రూ.172 కోట్ల 41 లక్షలు పంటపెట్టుబడిగా పంపిణీ చేశారన్నారు. సాగర్,న ఏఎంఆర్పీ, ఎస్ఎల్బీసీ, ఉదయ సముద్రం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరందిస్తున్నామన్నారు. జిల్లాలోని వివిధ శాఖల ద్వారా కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణంతో పాటు ఆసుపత్రుల ఆధునీకరణ, నూతన భవన నిర్మాణాలు, విద్యుత్ రంగంలో నూతన ప్లాంట్లను నిర్మించి ప్రజలకు అవసరమైన రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు జరుగుతున్నాయన్నారు. మున్సిపాలిటీల ఆధునీకరణ, రోడ్ల సుందరీకరణ, నూతన రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆసరా పించన్ల పెంపుతో పాటు మహిళలు, వృద్ధులు, పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనులు జరుగుతున్నాయన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల శకటాలు ఆకట్టుకోగా, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఎస్పీ చందనాదీప్తి, అడిషనల్ కలెక్టర్లు శ్రీనివాస్, హేమంత్ కేశవ్ పాటిల్, అధికారులు ఉన్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కార్యాలయాలు వాడవాడల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వై .వెంకటగిరి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, మిల్లర్స్ అసోసియేషన్‌లో అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, టిడిపి కార్యాలయంలో బంటు వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, ఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి, సిఐలు రాఘవేందర్ నరసింహారావు సత్యనారాయణ ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

అభ్యస్ హై స్కూల్ ప్రైమరీ స్కూల్ లలో...

మిర్యాలగూడ పట్టణంలోని సంతోష్ నగర్‌లో గల అభ్యాస్ రెసిడెన్షియల్ హైస్కూల్లో అభ్యాస్ విద్యాసంస్థల చైర్మెన్ కౌన్సిలర్, వంగాల నిరంజన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రైమరీ స్కూల్లో అభ్యాస్ విద్యాసంస్థల డైరెక్టర్ వంగాల పుష్పలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన వివిధ క్రీడా, వ్యాసరచన తదితర పోటీల విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

తిరుమలగిరిసాగర్ : గణతంత్ర దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు .తహసీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ పి.యాదగిరి,మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఖాజా అజ్గర్ అలి, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సురేష్, పశు వైద్యశాలలో పశువైద్యాదికారి డాక్టర్ కేశవ్ అజ్మీర, ఎస్టీ హాస్టల్లో వార్డెన్ లక్ష్మారెడ్డి , వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏఓ జానకి రాములు, బిసి బాలుర వసతి గృహంలో రవికుమార్, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ శ్రవణ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కె . శ్రీనివాస్, కెజిబివిలో ఎస్ఓ కవిత, ప్రాథమిక పాఠశాలలో కొంగరి సత్యనారాయణ, గాంధీ విగ్రహం వద్ద మిట్టపల్లి శివకుమార్, సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి లు జాతీయ జండాలను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఆంగోత్ భగవాన్ నాయక్ , ఎంపిఓ పద్మ , ఎంపీటీసీ రామనర్సమ్మ నాయకులు కాంసాని సాంభశివారెడ్డి , శాగం కోటిరెడ్డి ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల టౌన్ : 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీతో పాటు, మండలంలోని అన్ని ప్రైవేటు ,ప్రభుత్వ కార్యాలయాలు ముందు జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్ దుర్గారెడ్డి , తాహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ దశరథ నాయక్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో లాజర్ , పోలీస్ స్టేషన్లో ఎస్సై ఇరుగు రవి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక కనకదుర్గ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణ పార్టీ అధ్యక్షులు



చిట్యాల టౌన్

పొన్నం లక్ష్మయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు . లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆఫీసు ముందు అధ్యక్షులు జగిని బిక్షం రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, సిపిఐ ఎం నాయకులు శీలా రాజయ్య ,నారబోయిన శ్రీనివాసులు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హాలియా : అనుముల ప్రాథమిక పాఠశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు జె. చంద్రుడు పతాకావిష్కరణ గావించి విద్యార్థినీ విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు పోవాలని కోరారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల చొరవతో హాలియా లోని టైం స్కూల్ యాజమాన్యం మంద బ్రదర్స్ వారు పదివేల రూపాయల విలువైన బహుమతులను విరాళంగా ఇచ్చారు. టి.శివ సాల్మన్ రాజు ఆరువేల రూపాయల విలువైన వాటర్ బాటిల్స్‌ని విరాళంగా ఇవ్వడం జరిగింది. వీరికి ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయులును సన్మానించారు. నాణ్యమైన పరిశుభ్రమైన సీఎం బ్రేక్ ఫాస్ట్,రాగి జావ మరియు మధ్యాహ్న భోజనం అందిస్తున్న వంట ఏజెన్సీ ని కూడా బహుమతులు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోక్యనాథ్, నిమ్మల నిర్మలాదేవి మన్నెం వెంకటేశ్వర్లు, మంచి కంటి మధుసూదన్, కంచర్ల రజిత, మన్నెం సౌజన్య స్వాతి, దాతలు టి శివ ,సాల్మన్ రాజు ,బాలకృష్ణ పాల్గొన్నారు

టైం పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పురవీధులలో ప్రదర్శన నిర్వహించారు. కత్తి కోటిరెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం యొక్క ప్రతిష్టతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేములపల్లి : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జానయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ ,పిఎసిఎస్‌లో సీఈఓ రవీందర్రావు, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి శ్రవణ్ కుమార్, ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలల్లో జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కురుపయ్య, వైస్ ఎంపీపీ పాదురి గోవర్ధన శశిధర్ రెడ్డి, ఎంపీటీసీలు శ్రీరాంరెడ్డి, చైతన్య ,పల్ల వీరయ్య కో ఆప్షన్ నుస్రత్అలీ, సర్పంచ్ చిర్ర మల్లయ్య, పిఎసియస్ చైర్మన్ రాములు గౌడ్ ,బిజెపి మండల కార్యదర్శి సాంబమూర్తి ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాంతారెడ్డి, జడ రాములు యాదవ్ ,అధికారులు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : గణతంత్ర దినోత్సవ వేడుకలు నాగార్జునసాగర్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాగార్జునసాగర్ పైలాన్, హిల్ కాలనీలలో మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్స్, వార్డు ఆఫీసర్స్ విజయ్ కుమార్,నిరంజన్, పోలీస్ స్టేషన్ పై సి.ఐ బీసన్న, ఎస్సై సంపత్,బుద్ధవనంలో ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య,ఓఎస్డీ సుధాన్ రెడ్డి,విజయ విహార్ లో మేనేజర్ ఎల్లా స్వామి,వివిధ పాఠశాలలపై ఆయా సంబంధిత ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాలను ఎగురవేశారు.అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నందికొండ కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,రమేష్ జి,మంగతా నాయక్,ఆదాస్ నాగరాణి విక్రమ్, మున్సిపల్ అధికారులు విజయ్ కుమార్,నిరంజన్,అర్చన, నాయకులు శ్రీనివాసరాజు చంద్రయ్య,ఊర శ్రీనివాస్,వీరయ్య మరియు పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : ఉమ్మడి పీ ఏ పల్లి మండలంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు, వి ద్యాసంస్థలు, ఆరోగ్య కేంద్రాలు,రక్షక భటనిలయం,గ్రామపంచాయతీలలో సంబంధిత అధికారులు,సర్పంచులు,



చండూరు

ప్రజాప్రతినిధులు జెండాను అవిష్కరించారు.

చండూరు : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. చండూర్ ఆర్డీవో కార్యాలయంలో దామోదర్ రావు, చండూరు మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న,ఎంపీడీవో కార్యాలయంలో యాకూబ్ నాయక్, తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటయ్య, ఎస్ టి వో లో అల్లే పాండు, సన్ షైన్ స్కూల్లో కరస్పాండెంట్ కోడి వెంకన్న, గాంధీజీ స్కూల్లో కరెస్పాండెంట్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గీతా విద్యాలయంలో కరెస్పాండెంట్ నరసింహ చారి, కృష్ణవేణి స్కూల్లో కరెస్పాండెంట్ శేఖర్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో టౌన్ అధ్యక్షుడు కర్నాటి శ్రీనివాస్, పలు ప్రభుత్వ కార్యాలయం ముందు ఆ శాఖ అధికారులు,జామే మస్జీద్ ఆవరణలో ముజాహిద్ అలి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం ,కౌన్సిలర్లు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచులు, కోడి గిరి బాబు,అధికారులు, మాజీ జెడ్పిటిసి కో ఆప్షన్ మహమ్మద్ అలీ జిన్నా , ఖలీల్ , పట్టణ ముస్లిం మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జాతీయ పతాకం ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు హేమంత కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, పలువురు కౌన్సిలర్లు ,నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి జాతీయజెండా ను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి, నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్వి యాదవ్, నాయకులు వస్కుల కృష్ణయ్య, మండవ వెంకటేశ్వర్లు గౌడ్, కూరెళ్ల విజయ్ కుమార్, ఆకునూరి సత్యనారాయణ, ఎం కె ఐ సిద్ధిక్, గుండు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి విద్యాసంస్థలలో...

పట్టణంలోని నీలగిరి విద్యాసంస్థలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మారం నాగేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : 75 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామా లలో, ప్రభుత్వ కార్యాలయంలో పాఠశాలల్లోనూ పరిశ్రమంలోని స్వచ్ఛంద సంస్థల లో శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కేతపల్లి మండలం కేంద్రంలోని కార్యాలయాల్లో, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎస్ మధుసూదన్ రెడ్డి మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో వై హరికృష్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ అర్చన మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నందు సీఈఓ నరసయ్య కేతపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేశారు. వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పరిశ్రమలలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెరుమాల శేఖర్, పిఏసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు బొప్పని స్వర్ణలత స్థానిక కేతపల్లి గ్రామ సర్పంచి జటంగి ముత్తమ్మ, ఎంపీటీసీ సభ్యులు బొజ సుందర్ , అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో బాలరాజు రెడ్డి ,స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వీరబాబు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌దివ్యరెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి జెండాలను ఆవిష్కరించారు. రైతు సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి ,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, పాలసీతల కేంద్రంలో మేనేజర్ సైదులు, రైతు వేదిక నందు అధ్యక్షులు కే. లింగారెడ్డి ,ఏవో వెంకన్న సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘంలో మండల అధ్యక్షులు జెట్ట మోని యాదయ్య ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నటువంటి ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచులు, కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కేసాని లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, ఆర్ దసురు నాయక్, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, కార్యదర్శులు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి

- కొత్త లేబర్ చట్టాలు రద్దు చేయాలి
- ఆయకట్టుకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి

రైతు సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ..సిఐటీయూ మద్దతు



నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. రైతు చట్టాలపై కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సిఐటియూ మద్దతు తెలిపారు. సిపిఎం కార్యాలయం నుండి ఎన్ఎస్పి క్యాంపు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, ఇందిరా గాంధీ విగ్రహం రాజీవ్ చౌక్ మీదుగా ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో తీసుకువచ్చిన రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేశారని దాని ఫలితంగా ప్రధాని మోడీ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించాలని కానీ ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పండిన పంట మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, రవి నాయక్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, గోవర్ధన, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, మంద రాజు, బిఎం నాయుడు, వెంకట్ రెడ్డి, రామచంద్ర, కోడి రెక్క మల్లయ్య, రామ్ రెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందించడమే లక్ష్యం

- నాకు రాజకీయాలు తెలియవు సేవ చేయడమే ఒక్కటే తెలుసు
- నేను... నా మిర్యాలగూడ పోస్టర్ అవిష్కరణ
- గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదలకు ఉచితంగా మెరుగైన విద్య వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని, నాకు రాజకీయాలు చేయడం తెలియదని సేవ చేయడం ఒకటే తెలుసు అని అందరి ముఖాల్లో సంతోషం ఉన్నప్పుడే తాను సంతోషిస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు అనేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి అల్లరించారు. విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా గణతంత్ర దినోత్సవం వచ్చిందని అందులో భాగంగానే విద్యార్థులందరికీ ఉచితంగా నోటు పుస్తకాలు అందించాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానన్నారు. వచ్చే ఆగస్టు 15 నాటికి 'నేను నా మిర్యాలగూడ 'నినాదంతో పేద విద్యార్థులకు పేదలకు ఆదుకునే విధంగా పాలన ఉంటుందన్నారు. విద్యా దానం చాలా గొప్పదని అన్ని వర్గాల వారిని ఉన్నత స్థానాలను తీసుకెళ్లేందుకు విద్య ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించింది గాను వారంలో ఒక రోజు ప్రభుత్వ పాఠశాలను సందర్శిస్తానని తెలిపారు. అనంతరం నేను నా మిర్యాలగూడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చెన్నయ్ తాసిల్దార్ హరిబాబు ఎమ్ఈఓ బాలాజీ నాయక్, డీఎస్పీ వెంకటగిరి ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు తమ మేనిఫెస్టోలో గౌరవ వేతనం రూ.10వేల ఇస్తామని హామీని అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించిన తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సుమారు ఐదు నెలల నుంచి బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక అర్థాకలతో అలమటిస్తున్నారనానరు.. ప్రభుత్వం వెంటనే కార్మికులకు తమ ఖాతాలలో బిల్లులు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికులకు ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, నూతనంగా ప్రవేశపెట్టిన అల్పహారానికి పాత్రలు ప్రభుత్వమే ఇచ్చి కార్మికులతోనే వండివ్వాలని, స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. .యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కరీమున్నీసా అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మేడి హంస, నీరుడు రాజ్యలక్ష్మి ,యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, అలివేలు ,ముత్తమ్మ, ఎల్లమ్మ, పద్మ, లక్ష్మమ్మ ,సునీత, ఇందు, కవిత, పుష్పలత, ఇందిరా, రేణుక, సైదమ్మ రాములమ్మ మల్లయ్య, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో యాకూబ్ నాయక్‌కు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-చండూరు



చండూరు ఎంపీడీవో యాకూబ్ నాయక్ కు మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం నల్గొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, జిల్లా ఎస్పీ చందన దీప్తి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు తో పాటు ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు పొందినందుకుగాను జిల్లా కలెక్టర్ , ఎస్పి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆఫీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,ఆఫీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

ఏపీఓ యాట వెంకటేశ్వర్లుకు ఉత్తమ అవార్డు



నవతెలంగాణ -నల్లగొండటౌన్

పెద్దవూర ఏపీఓగా పనిచేస్తున్న యాట వెంకటేశ్వర్లు ఉత్తమ అవార్డు అందుకున్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లాకేంద్రంలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ హరిచందన దాసరి, ఎస్పీ చందనా దీప్తి, ఉపాధ్యాయ ఎమ్మెల్యే అలుగుబెల్లి నర్సిరెడ్డి చేతుల మీదగా ఆయన అవార్డును ,ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

ఎస్ఐ రంగారెడ్డికి ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-మర్రిగూడ

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉత్తమ ప్రతిభ పురస్కారాలలో మర్రిగూడ ఎస్ఐ కే రంగారెడ్డి విధి నిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరములను నిరోధించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందులకుగాను జిల్లా ఎస్పీ చందన దీప్తి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ఎస్ఐ కే. రంగారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

2

నవతెలంగాణ

సూర్యాపేట

శనివారం | జనవరి 27. 2023 | www.navatelangana.com

జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినికి సన్మానం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలపరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వేములకొండ సుప్రియ వాలీబాల్ క్రీడలో జాతీయస్థాయికి ఎంపికైనందుకు శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలెల్లి సురేష్,మాజీ సింగల్ విండో చైర్మెన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రత్నం లక్ష్మాజీ, మాజీ ఎంపీపీ రత్నం మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు వెంకన్న, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల కొండ ఉప్పలయ్య, కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సంతోష్ ముదిరాజ్, కొణతం కరుణాకర్‌రెడ్డి,జీడి నాగరాజు, కొండకింది సత్యనారాయణరెడ్డి కర్కాని సైదులు పాఠశాల ప్రధానోపాధ్యా యులు చాంప్లానాయక్, పీఈటీ సైదులు పాల్గొన్నారు.



డెక్కన్ సిమెంట్స్‌లో ఘనంగా రిపబ్లిక్‌డే

నవతెలంగాణ-పాలకవీడు

మండలపరిధిలోని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారంలో 75వ గణతంత్ర్య దినోత్సవాన్ని గనంగా నిర్వహించారు. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసరాజు, సీజీఎం నాగమల్లీశ్వర్‌రావు, సీనియర్ ఉద్యోగి లక్ష్మనారాయణలు కలిసి జాతీయజెండాను ఎగురవేసి గీతాలాపన చేశారు.వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ పటిష్టమైన రాజ్యాం గాన్ని అమల్లోకి తెచ్చుకుని, అసమానతలు లేకుండా అభివృధి చెందుతున్న దేశం మనదన్నారు. తదుపరి విధార్థులకు, సిబ్బందికి మిఠాయిలు పంచారు.



రైతులకు మద్దతుధర చట్టం అమలు చేయాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లాకేంద్రంలోని జనగాం బైపాస్ నుండి ఎస్వీ కాలేజీ, పాత బస్టాండ్,పూలసెంటర్, పొట్టి శ్రీరాములు సెంటర్, వాణిజ్య భవన్,కొత్త బస్టాండ్ వరకు భారీ ట్రాక్టర్,బైకు,ఆటో ర్యాలీతో తరలి వచ్చిన సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేంద్రం మూడు వ్యవసాయ నల్లచట్టాల ఉపసంహరణ సందర్భంగా మోడీ ఇచ్చిన హామీలు నేటికి నెరవేర్చలేదన్నారు. కనీసం మద్దతు ధర అమలు చట్టాన్ని అమలు చేయకుండా రైతులకు రుణమాఫీలను చేయడానికి నేటికీ అంగీకరించడం లేదని విమర్శించారు. ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన 40 వేల కేసులను ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చిన నేటికి ఉపసంహరించుకోలేదని పేర్కొన్నారు. రైతాంగ ఉద్యమంలో చనిపోయిన 750 మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా పరోక్షంగా రైతు వ్యతిరేక నల్ల చట్టాల అమలు చేయడానికి చూస్తుందని ఈ దుర్మార్గ



ప్రభుత్వ చర్యను వ్యతిరేకించాలన్నారు. రైతు ఉద్యమం పై తీవ్ర నిర్బంధం కొనసాగించడానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. రిజర్వ్ బ్యాంకు సూచనల మేరకు బ్యాంకుల నుండి 8.3 శాతం చిన్న సన్నకారు రైతులకు రుణాలు ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీలకు 25 శాతం ఇవ్వాలన్నారు . ఉపాధి హామీలో 200 రోజులు పని కల్పించి,రోజుకు 600 వేతనం ఇవ్వాలని కోరారు. ఎన్ ఈ ఆర్ బి రిపోర్టు ప్రకారం ఏటా 12,600 మంది రైతులు ఆత్మహత్యలకు పాటుపడుతున్నారని వీటి నివారణ చర్యలు చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. దేశంలో మోడీ అనుసరిస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను వీడనాడి రైతాంగ, కార్మిక సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని యెడలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కంబాల శ్రీనివాస్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య ,కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పుజు సూర్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్,ఐ. ఎఫ్. టి. యు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య,ఐ.ఎఫ్. టి.యు నాయకులు రమేష్,దొడ్డ వెంకటయ్య, పోటు లక్ష్మియ్య,చెరకు ఏకలక్ష్మి, రాంబాబు, కోట గోపి, కొలిశెట్టి యాదగిరి రావు, కునుకుంట్ల సైదులు, పోలేబోయిన కిరణ్, నర్సింహా రావు, దేసోజు మధు, రామోజీ,బుర్ర వెంకటేశ్వర్లు, రాజు, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, గోపగాని రవి, మేకల కనుకరావు, పోరేడ్ల దశరథ, సంజవ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, లచ్చిరెడ్డి, ప్రతాప్, పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, రహీం, బొల్లె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ దర్గాలో అన్నదానం

నవతెలంగాణ-పాలకవీడు



మండలంలోని పవిత్ర జాన్‌పహాడ్ దర్గా ఉర్సు కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు యాద ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి జనంపల్లి వెంకటయ్య, కోశాధికారి గజవెల్లి నర్సింహారావు, గౌరవ అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు గుండా భిక్షపతి, ఊటుకూరి శ్రీనివాస్, సాముల శేఖర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌పై హాస్పిటల్‌కు విశిష్ట గుర్తింపు

- **కేంద్ర రాష్ట్ర ఆరోగ్యశ్రీ విభాగాల ప్రశంసలు**

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రారంభించిన అనతి కాలంలోనే పట్టణం, జిల్లా పరిధి దాటి విశేషంగా ప్రజలకు వైద్య చికిత్సలు, క్లిష్టతర ఆపరేషన్ల నిర్వాహణలో హెల్త్ పై హాస్పిటల్ తాజాగా మరో విశిష్ట స్థాయిలో ప్రశంసలు పొందడం విశేషం.పట్టణంలోని జమ్మిగడ్డలోని హెల్త్‌పై హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ విభాగం కింద అత్యధిక ఆపరేషన్లు చేయటంతో పాటు, ఆయ పేషంట్లలో ఆపరేషన్ సమయంలోగానీ ,తదుపరి గానీ సంతోషకర సంతృప్తికర చికిత్స విధానాల్ని అవలంబించినందుకు గాను ప్రత్యేక ప్రశంస సర్టిఫికెట్ లభించింది. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన ఆరోగ్యశ్రీ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా శుక్రవారం కలెక్టర్ వెంకట్రావు చేతుల మీదుగా ఇట్టి ప్రశంస ధ్రువీకరణపత్రం అందుకోవడం విశేషం.సంవత్సర కాలంలో మొత్తం జరిగిన ఆపరేషన్లు, వారికందిన సౌకర్యాలు లాంటి అంశాలని పరిగణంలోకి తీసుకొని ఇలాంటి ప్రశంస సర్టిఫికెట్ అందజేశారు.ఇలాంటి ప్రశంసాపత్రం ప్రస్తుతం జిల్లా మొత్తంలో రెండే రెండు హాస్పిటల్స్ రావడం జరిగింది.ఒకటి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కాగా రెండవది హెల్త్‌పై హాస్పిటల్ కావడం చాలా సంతోషకరంగా ఉందని హాస్పిటల్ వ్యవస్థాపక చైర్మెన్ మతకాల చలపతిరావు హర్షం వ్యక్తం చేశారు.ఆర్థోపెడిక్, తుంటి మార్పిడి, పలు రకాల ఆర్థోపెడిక్ సర్జరీలు, అన్ని రకాల జనరల్ సర్జరీలు అత్యాధునిక చికిత్సలు లాప్రొస్కోపిక్ విధానంలో తమ హాస్పిటల్‌లో వైద్య సేవలందిస్తున్నారని, ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కోదండరామ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, ప్రొఫెసర్ కోదండరామ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ కల్పించడంతో జిల్లా ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాదరబోయిన లింగయ్య హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమము ఉవ్వెత్తున సాగుతున్న క్రమము 2009లో ప్రారంభమైనప్పుడు అన్ని పార్టీలను ఒక్క తాటిపైకి తెచ్చి జేఏసీగా ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.

ఉత్తమ ఎంపీడీఓగా వనజ, టైపిస్టుగా జి.వరుణ్‌కుమార్

నవతెలంగాణ-గరిడేపల్లి

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంపీడీఓగా గరిడేపల్లి ఎంపీడీఓ వనజ ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో కలెక్టర్ వెంకట్రావ్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు తీసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. కార్యాలయ సిబ్బంది, ఎంపీపీ, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు అందించిన సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న జి.వరుణ్‌కుమార్ ఉత్తమ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ, టైపిస్టులు ఉత్తమ అవార్డు సాధించడం పట్ల ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, వైస్‌ఎంపీపీ గుత్తికొండ ప్రమీలరమణారెడ్డి, కార్యాలయం అధికారులు, సిబ్బందితో పాటు పలువురు మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు అభినందనలు తెలిపారు.



ఉత్తమ మండల పంచాయతీ అధికారిగా దొడ్డి నరేష్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పెన్‌పహాడ్ ఎంపీఓ దొడ్డి నరేష్ జిల్లా ఉత్తమ ఎంపీఓ అవార్డుకు ఎన్నికయ్యారు.గణతంత్ర దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా ప్రతి పనిలో తనదైన శైలిలో మండలానికి మంచి పేరుతో పాటు ప్రతి పనిలో తాను ఆదర్శంగా నిలుస్తూ పంచాయతీ కార్యదర్శుల ద్వారా ప్రతి పనిని ప్రణాళిక బద్ధంగా చేస్తూ జిల్లాలో ఆదర్శ ఎంపీఓగా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం అవార్డు అందుకున్నారు.



తహసీల్దార్ మందడి నాగార్జున్‌రెడ్డికిఉత్తమ అవార్డు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవవేడుకల్లో హుజూర్ నగర్ తహసీల్దార్ మందడి నాగార్జున్‌రెడ్డి కలెక్టర్ వెంకట్రావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు రెవెన్యూ సిబ్బంది,స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలిపారు.

రానున్న రెండేండ్లలో రూ.కోటితో దర్గాను అభివృది చేస్తా

- **రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

నవతెలంగాణ-పాలకవీడు

రానున్న రెండేండ్లలో రూ.కోటితో జాన్‌పహాడ్ దర్గాను అభివృది చేస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ఎండలంలోని జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం అట్టహాసంగా కొనసాగింది.రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై పవిత్రగంధాన్ని ముజావారి నివాసం నుండి సందన్‌ఖాన్ (గంధం భవన్)కు స్వయంగా తీసుకెళ్లారు. మంత్రికి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ మండల నాయకత్వం, దర్గా పూజారులు ఆయన వెంట నడిచారు.తదనంతరం పవిత్రదర్గాలోని సైదులు బాబా సమాధులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మతసామరస్యానికి ప్రతీక ఉర్సుఉత్సవాలు న్నారు.వర్షాలు సమృద్ధిగా పడాలని, రైతన్నలకు పంటలు పండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని పవిత్ర జాన్‌పాడ్ దర్గాలో మొక్కానన్నారు. రానున్న రెండేండ్లలో కోటి రూపాయలతో అన్ని విధాల దర్గాని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో రూ. 12 లక్షలతో గంధోత్సవ భవన్, నేరేడుచర్ల నుండి జాన్‌పహాడ్ -మఠంపల్లి నుండి దామరచర్ల వరకు డబుల్ రోడ్డు నిర్మించామని గుర్తు చేశారు.గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటం తప్ప దర్గాను అభివృద్ధి చేయలేదని విమర్శించారు.వేలాదిమందిగా భక్తులు తరలిరావడంతో జాన్‌పహాడ్ దర్గా పరిసరాలు కిక్కిరిశాయి.పవిత్ర గ్రంథం ఊరేగింపులో దాన్ని అందుకోవడానికి భక్తులు పోటీపడ్డారు, పోలీసులు గట్టి బందోబస్తు మధ్య ఆనవాయితీగా పరిసర గ్రామాలైన కాల్మెట్‌తండా, జాన్ పహాడ్, చెరువుతండా గ్రామాల్లో గ్రంథాన్ని ఊరేగించి దర్గాలోకి చేర్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపాల్ నాయక్, జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింహా రావు, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు బైరెడ్డి జితేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు మీసాల ఉపేందర్, విజయ, వెంకట్, కవిత నీమానాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి

- **కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా అభివృద్దే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ రాహుల్‌హెగ్డే,అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్‌రెడ్డిలతో కలిసి హాజరయ్యారు.ముందుగా పోలీస్ వందనం స్వీకరించి జెండా



సూర్యాపేటలో..

ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 75వ, గణతంత్ర దినోత్సవ వేడుకకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, ఉద్యోగులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి మరియు జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా గణతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామన్నారు.ప్రతి పౌరుడు హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన అందరికి అందించటం, అభివృద్దే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు.కొత్త ప్రభుత్వంలో ప్రజాపాలన, పారదర్శక పాలన సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజికన్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ. ఆరు గ్యారెంటీలలో ఒకటి మహాలక్ష్మి పథకం, రెండవది రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పథకం గ్యారెంటీలు 9 డిసెంబర్ 2023 నుండి అమలులోకి వచ్చాయన్నారు.మహాలక్ష్మి పథకం



సూర్యాపేటలో..

క్రింద జిల్లాలో ఇప్పటి వరకు 21 లక్షల 32 వేల 860 ప్రయాణికులు పల్లె వెలుగు మరియు ఎక్స్-ప్రెస్ ల ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించు కున్నారన్నారు.రాష్ట్రంలోని పేదలందరికి ఉచితముగా కార్పోరేట్ వైద్యం అందించాలనే గొప్ప ఉద్దేశముతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఉన్న వైద్య సహాయంను 10 లక్షల రూపాయలకు 9 డిసెంబర్ 2023 నుండి పెంచామన్నారు.జిల్లాలో డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజా పాలన అభయ హస్తం గ్యారెంటీల కొరకు దరఖాస్తులు స్వీకరించడానికీ జిల్లాలోని 475 గ్రామ పంచాయతీ మరియు 5 మున్సిపాలిటీలలో 141 వార్డు సభల ద్వారా 3,76,419 దరఖాస్తులు స్వీకరించినట్టు తెలిపారు. 1,330 మంది ఉద్యోగులతో ఆన్-లైన్ చేయడమైనది.సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించాలని పట్టుదలతో ఉన్నది.ప్రజల ఉద్యమ ఆకాంక్షలు, ప్రజా సంక్షేమమే ఈ ప్రభుత్వ ప్రాధాన్యాలు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టింది.వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్‌తో పాటు రైతు భరోసా పథకంలో భాగంగా యాసంగీ 2023-24 సీజనులో జిల్లాలోని మొత్తం 2 లక్షలా 93 వేలా 689 మంది రైతులకు రూ. 317.46 కోట్లు కేటాయించామన్నారు. ఇప్పటి వరకు లక్షా79 వేలా 450 మంది రైతులకు రూ.96.76 కోట్లు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేశామన్నారు.ఈ ప్రక్రియ కొనసాగుతోంది.రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు.ఒక పద్ధతి ప్రకారం ఆప్రక్రియ పూర్తి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.జిల్లాలో ప్రజలు తమ సమస్యలు, ఆర్జీలను, ప్రజా వాణి పేరుతో ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల కార్యాలయంలో మరియు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించబడుచున్నవి. అవసరమైనచో సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు..తర్వాత 6 పాఠశాల విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తూ విద్యార్థులచే కలెక్టర్, ఎస్పీ ఫోటోలు దిగుతు విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు వేసిన అన్ని డ్యాన్సులు బాగున్నాయని మెచ్చుకుంటూ కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుమతులు ప్రదానం చేశారు.జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు శాదం వెంకటరెడ్డి,గుడిపాటి అంజయ్య, టంగుటూరి కోటయ్య, బండ పుల్లారెడ్డిలను కలెక్టర్,ఎస్పీ గౌరవంగా సన్మానించారు.జిల్లాలో ఉత్తమ ప్రతిభ చూపెట్టిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.అదేవిదంగా జిల్లాలో గల 216 స్వయం సహాయక సంఘాలకు(మెప్మా)వడ్డీలేని రుణాల పంపిణికి రూ.9.16 కోట్లు, భానుపూరి జిల్లా మహిళా సమాఖ్యలోని 7931 సంఘాలకు రూ.508.97 కోట్లు, 2750 సంఘాలకు రూ.90.59 కోట్ల చెక్కులను కలెక్టర్ చేతుల మీదుగా మహిళ సంఘాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, ట్రెయినీ ఐపీఎస్ అధికారి రాజేష్‌మీనా, ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, ఆర్డీవోలు సూర్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, డీఎస్పీ నాగభూషణం,జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్,డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్ఓ కోటాచలం, డీఈవో అశోక్, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో..

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

సూర్యాపేట : కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మనువాద రాజ్యాంగాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు విమర్శించారు. పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక సంఘం కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను యూనియన్ అధ్యక్షుడు పేరాల వెంకన్న జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు.మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు పెరిగాయని, నిరుద్యోగం పెరిగిందని, పోరాడి సాధిచుకున్న కార్మిక చట్టాలు కుదించి లేబర్‌కోడ్‌లు తెచ్చారని విమర్శించారు.వ్యవసాయ చట్టాలు, విద్యుత్ సవరణ బిల్లు 2022 తెచ్చి ప్రజలకు వ్యతరేకంగా నిర్ణయాలు, చట్టాలు తెచ్చారు తప్ప ఏ ఒక్కటి కూడా ప్రజలకు అందుబాటులో ఉండే చట్టాలు తేలేదని



చివ్వెంలలో..

నెమ్మాది తెలిపారు.వచ్చే నెల ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక, గ్రామీణ బందను అన్ని కార్మిక, రైతు సంఘాల కలిసి ఐక్యంగా పిలుపు ఇచ్చాయని కార్మిక వర్గం మొత్తం పాల్గొని మోడీని 2024లో ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్క్స్, లింగయ్యా, దానేలు,షఫీ, వెంకన్న, రాము, వేల్పుల వెంకన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

భారత రాజ్యాంగాన్ని లౌకికత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కళాశాల లో రాజ్యాంగ పీఠికను విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు.నూతన జాతీయ విద్యా విధానం పేరుతో రాజ్యాంగాన్ని ,విద్యార్థుల భవిష్యత్‌ను తుంగలో తొక్కే కుట్ర పన్నుతుందన్నారు.మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరాలంటే ప్రజాస్వామ్యం వర్ధిల్లాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్, సాయి గౌతమి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ల సోమిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తాళ్ల వినయ్, అక్కినపల్లి వినయ్, యాతాకుల ప్రవీణ్ కుమార్, రాంబాబు, మధు తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో..

చివ్వెంల: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రంగారావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఈఓ జూలకంటి శ్యాంసుందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరంరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు నివాళు లర్పించారు.. పలు కార్యక్రమాల్లో ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్, ఎంపీఓ గోపి, మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, ఏపీవో నాగయ్య, పంచాయతీరాజ్ ఏఈ లింగానాయక్, ఏపీఎం రాంబాబు, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ సైదులు, ఆర్ఐలు రామారావు, వెంకట్‌రెడ్డి, ఎల్కకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తుంగతుర్తి: స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని,భారత రాజ్యాంగంలోని విలువల హక్కుల కోసం పాటుపడాలని మేరీ మదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మేరి విజ్జి అన్నారు.ఆ పాఠశాలలో జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ సిస్టర్ అలేసియా,ఫాదర్ కాస్పర్,వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ రిన్సీసిస్టర్ హెలెన్‌సిస్టర్ జ్యోతి, సిస్టర్‌మరియ, స్టాఫ్ సెక్రెటరీ అనిత, అసిస్టెంట్ సెక్రెటరీ అశోక్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండలంలోని తొండ గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు కందుకూరు చంద్రమ్మ నర్సయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు లయన్స్ క్లబ్ కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య మంగ ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరు లక్ష్మయ్య, కోశాధికారి గాదరబోయిన సురేష్ , మాజీ అధ్యక్షుడు రామచంద్రయ్యగౌడ్, సోమేశ్, పోతరాజు ముత్తయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి , ఉపాధ్యా యులు మురళి, మల్లికార్జున్, జానిబేగం, అనితాకుమారి తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో..

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నేరేడుచర్ల :పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఆదిశగా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడు చర్ల మున్సిపల్ కార్యాలయంలో జనవరి 26 సందర్భంగా ముందుగా పోలీస్ గౌరవవందనం స్వీకరించి మహనీయువుల చిత్రపటాలకు పూలమాలలేసి జాతీయ జెండా ఆవిష్కరించారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనపరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి, డీఎస్పీ ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ సైదులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | జనవరి 27, 2024 | www.navatelangana.com

నేడు చైర్మెన్ పదవికి బలనిరూపణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వసుపరి శంకరయ్యపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్లు అవిశ్వాసం కోరుతూ జిల్లా కలెక్టర్ హనుమంత్ కె. జెండగే ని కలిసిన సంగతి పాఠకులకు విధితమే. నేడు 27వ తేదీన అవిశ్వాస తీర్మాణంలో బల నిరూపణ చేసుకోవాలని కోరుతూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా, శనివారం చైర్మెన్ కుర్చీ కోసం కౌన్సిలర్లు పెద్ద ఎత్తున అవిశ్వాస తీర్మానం చేసేందుకు సిద్ధమవుతున్నారు.లక్షల్లో బేరసారాలు నడుస్తుండడంతో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యతో పాటు వార్డు కౌన్సిలర్లు, ఎర్ర దయామని దేవదానం 2, జూకంటి శ్రీకాంత్11, దాసి నాగలక్ష్మి సంతోష్ 8, రాయపురం నరసింహులు6, అవిశ్వాసం నెగకుండా చేసేందుకు బెంగళూరు ఇతర ప్రాంతాలకు టూరు వెళ్లినట్లు ఆలేరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. అంగట్లో సరుకులు లాగా మున్సిపల్ కౌన్సిలర్ల బేర సరాలు జరుగుతుండగా, ప్రజా సమస్యల గాలికి వదిలి చైర్మన్ కుర్చీ కోసం కొట్లాడుకుంటున్నరని ప్రజలు అవిశ్వాస తీర్మానం వరకు ఎట్లాంటి పరిస్థితులు ఉంటాయని వివిధ రాజకీయపక్షాలు ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు .

ఉపాధ్యాయులకు ఉత్తమ పురస్కారాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు దూడల వెంకటేష్, రావి హరినాథ్ రెడ్డిలు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఎన్నికల శిక్షణలలో ఎన్నికల విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే, అదనపు కలెక్టర్లు భాస్కరరావు, వీరారెడ్డి, డిసిపి రాజేష్ కుమార్, చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ గౌరవం రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామసుందరి ఉపాధ్యాయులు శేఖర్, మంద సోమరాజు, కాజా ఆలీ, సాంబశివ, నవీన్ కుమార్, స్వర్ణలత, లక్ష్మమ్మ, కవిత, విజయలక్ష్మి, మీరా, రవి, వేణు మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ మిత్రులు అభినందనలు తెలిపారు.

అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే
- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-భువనగిరి

అన్ని రంగాల్లోనూ యాదాద్రి భువనగిరి జిల్లాను అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీలో జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే జాతీయ పతాకావిష్కరణ చేసి అనంతరం మాట్లాడారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనం స్వీకారంచారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని తన ప్రసంగం ద్వారా వివరించారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ ను నిలుపుకునేందుకు, భారతరత్న డా. బిఆర్ అంబేద్కర్ సారథ్యంలో వ్రాయబడిన భారత రాజ్యాంగము జనవరి 26, 1950 రోజున అమలులోకి వచ్చింది. ఇలాంటి పర్వదినాన దేశ స్వాతంత్ర్యము కోసము పోరాటము సాగించిన అమర వీరులకు రాజ్యాంగ రూపకర్తలకు ఈ సందర్భముగా జోహారులు అర్పించారు. నూతన ప్రభుత్వం కొలువు తీరాక ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా పలు హామీలను అమలు పరుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 8 లక్షల 51 వేల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేసినట్లు తెలిపారు. వైద్య , ఆరోగ్యశాఖలో మన జిల్లాలో 26 ప్రభుత్వ ఆసుపత్రులు, 1 ప్రైవేటు ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ ఎ సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు, స్వాతంత్ర్య సమర యోధులు, సీనియర్ సిటీజన్స్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, తంగేళ్లపల్లి రవికుమార్, పోత్తం శెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి, యాదగిరిగుట్ట జడ్పిటిసిలు సుబ్బూరు బీరు మల్లయ్య, తోటకూర అనురాధ, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



తెగుళ్ల బారిన వరిచేలు

సస్యరక్షణ చర్యలు తీసుకోవాలంటున్న అధికారులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలో వరి చేలు గత కొని రోజులుగా అనేక తెగుళ్లకు గురై ఎర్రబారుతున్నాయి. కాండంతొల్చే పురుగు (మొగిపురుగు), వేరుకుళ్లు వంటి తెగుళ్ల సోకి నాటు వేసిన నెలలోపే పచ్చగా ఉండాల్సిన వరిచేలు ఎరుపు, పసుపు రంగులోకి మారుతున్నాయి. తెగుళ్ల నివారణ కోసం రైతన్నలు ఎరువుల షాపు యజమానుల చెప్పిన మందులు వాడి అదనపు ఖర్చులకు గురవుతున్నారు. ఏ యేటి కాయేడు పెరిగిన సాగు ఖర్చులతో పాటే చీడపీడలు రైతు పంటలను ఆశించి ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వ్యవసాయ అధికారులు మాత్రం పంటలను పరిశీలించి సలహాలు ఇస్తున్నప్పటికీ ఆర్థిక భారం మాత్రం తగ్గడం లేదు. అనావృష్టితో గత ఖరీఫ్ సీజన్‌తో పోలిస్తే రబీ సీజన్‌లో వరిసాగు 50 శాతానికి పడిపోయింది. మండలంలో ఈ రబీ సీజన్‌లో 7,500 నుండి 8 వేల ఎకరాల వరకు వరి సాగు అవ్వచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే మండలంలో 5నుంచి 6 వేల ఎకరాల వరకు వరి నాట్లు వేసినట్లు అధికారులు ధ్రువీకరిస్తున్నారు. పంట మార్పిడి చేసుకోక పోవడం, అధిక మోతాదుల్లో ఎరువులు, క్రిమిసంహారకాలు వాడడం తెగుళ్ల భారికి కారణమవ ౖతున్నాయని అధికారులు అంటున్నారు.

తెగుళ్లకు గురైంది వాస్తవమే: ముత్యాల నాగరాజు (ఇన్చార్జి వ్యవసాయ అధికారి నారాయణపురం)

మండలంలో వరి చేలు తెగుళ్ల బారికి గురైంది వాస్తవమే.. రైతులు సమాచారం ఇచ్చిన వెంటనే ఫీల్డ్ కు వెళ్లి పరిశీలిస్తున్నాను. నాటు వేసిన 20 రోజుల లోపే గుళికలు వేసుకోవాలి. ఎర్రబారిన చేలకు గుళికలు వేయడంతో పాటు, సిలేట్ జింక్‌ను 1 లీటర్ నీటిలో 2గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేసుకోవాల్సి ఉంటుంది. రోజు పాత నీళ్లను తొలగించి కొత్త నీటిని పారించాలి.ఎక్కువ మోతాదుల్లో యూరియా, అడుగు మందులు వాడడం భూసారం దెబ్బతిని చీడ పీడలు ఆవరిస్తున్నాయి. భూసారాన్ని పెంచుకునేందుకు సేంద్రియ ఎరువులు వాడాలి. పంట మార్పిడి చేసుకోవాలి.

చీడ పీడలతో ఖర్చులు పెరుగుతున్నాయి: దోనూరు నర్సిరెడ్డి (రైతు నాగంవారిగూడెం)

వరి చేనుకు చీడ పీడలు ఆవరించడంతో ఖర్చులు పెరుగుతున్నాయి. ఆరు ఎకరాల్లో వరి నాటేస్తే రెండున్నర ఎకరాలు ఎర్ర బారింది. వరి చేను కాండంలో బియ్యం పురుగుల మాదిరి పురుగులు ఉన్నాయి. పెరిగిన వ్యవసాయ పెట్టుబడుల వల్ల ఒక ఎకరా సాగుకు రూ.25 వేల ఖర్చు అవుతుంది. ఇప్పటికే ఎర్రబారిన వరి చేనుకు గుళికలు వేయడంతోపాటు, పిచికారి మందులు వాడినా తేరుకోవడం లేదు.

సీఎంఆర్ బియ్యం సేకరణ పూర్తి కావడం పట్ల హర్షం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో వానాకాలం 2022-23 సంబంధించిన సీయంఆర్ బియ్యం సేకరణ పూర్తి కావడంపట్ల జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే, అదనపు కలెక్టర్ ఏ.భాస్కర రావు హర్షం వ్యక్తం చేశారు. వానాకాలం 2022-23లో జిల్లాలో 44 మంది మిల్లర్లకు ధాన్యం పంపి, మిల్లర్ల నుండి బియ్యం సేకరణ 99.50 శాతం పూర్తి చేశామని, 1,90,333 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తుది గడువులోగా సేకరించినట్లు తెలిపారు. సకాలంలో అందించలేక పోయిన లక్ష్మీ నారాయణ రెడ్డి బిన్నీ రైస్ మిల్, అనంతారం వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 43 మంది మిల్లర్లు వంద శాతం బియ్యం అందించినప్పటికి, గుండాల మండలంలోని లక్ష్మీ నారాయణ రెడ్డి బిన్నీ రైస్ మిల్, అనంతారం వారు తమ యజమాని మరణించడం వలన, కుటుంబ సభ్యుల అంతర్గత వ్యవహారాలతో 1150 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి బకాయి పడ్డారని, దానిని సకాలంలో అందజేయనందుకు ప్రభుత్వం వేసే 25 శాతం పెనాల్టీతో కలిపి 5.23 కోట్ల రూపాయలు వారు చెల్లించాల్సి ఉందని, దానికి గాను వారిపై క్రిమినల్ కేసు మరియు రెవెన్యూ రికవరీ చట్టం పరిధిలో సొమ్మును రాబట్టడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



యువడిఫెన్స్ అకాడమీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని యావపూర్ లో గల యువ డిఫెన్స్ అకాడమీలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.(TPJMA) టీపిజేఎంఏ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిగాటి భాస్కర్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.అనంతరం కుమారస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రదర్శించబడిన పరేడ్ కార్యక్రమంలో గౌరవ వందనం స్వీకరించారు.విద్యార్థి విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు కార్యక్రమానికి ప్రత్యక్ష ఆకర్షణంగా నిలిచాయి.విద్యార్థులకు ఇటీవలే నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు,యువత పట్టుదలతో ముందుకెళ్లి సాధించలేనిది అంటూ ఏదీ ఉండదన్నారు.రక్షణ రంగంలో యువతకు అపార అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఎం డి పసుపులేటి వెంకటేశ్వరరావు,ప్రిన్సిపల్ శాంతి, అకాడమీ డీన్ అబ్దుల్లా, ప్రిన్సిపల్ రాజేంద్ర దేవి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

ట్రాక్టర్స్, బైక్‌లతో భారీ ర్యాలీ
ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలంటూ పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధాలను రైతులు, కార్మికులు, కర్షకులు ప్రజా సంఘాలు ఐక్యంగా ఉండి వాటిని తిప్పి కొట్టాలని ఎస్కెయం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొల్లూరి రాజయ్య , మాటూరి బాలరాజు గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంధు సమ్మెను జయప్రదం చేయాలని ఎస్కెఎం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో టాక్టర్స్, బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమై వినాయక చౌరస్తా, కొత్త బస్టాండ్, ప్రిన్స్ కార్నర్ మీదుగా జగదేవపూర్ చౌరస్తా నుండి తిరిగి జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య చేసి వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బిజెపిని ఓడించాలని రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్, రైతు సంఘం జిల్లా నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కెవిడి ఉప్పలయ్య, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెం అడివయ్య, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా కార్యదర్శి చిరబోయిన రాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం, డి ఎచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి కాశపాక దయాకర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల కొమరయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు, రైతు సంఘం జిల్లా నాయకులు బబ్బురి పోశెట్టి నూకల భాస్కర్ రెడ్డి, బండి రవి బండి శ్రీను. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సీఐటీయూ జిల్లా నాయకులు మాయ కృష్ణ, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు నేరేడు స్వామి, , సామల శోభన్ బాబు, గణబోయిన వెంకటేష్, సామల భాస్కర్ పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలను బలోపేతమే లక్ష్యం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్ కస్తూరిబాగాంధీ బాలిక పాఠశాలను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిసందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడ చదువుతున్నటువంటి పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థినీలతో ముచ్చటించి వారి యొక్క సమస్యలను తెలుసుకొని వారితో పాటు మధ్యాహ్న భోజనం చేశారు. గత ప్రభుత్వంలోను ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసినారని అట్టి నిర్వీర్యమైనటువంటి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి ప్రభుత్వ పాఠశాలను మౌలిక సదుపాయాలు కల్పించి పేద విద్యార్థులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి గాంధీ బాలిక విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఏడాది పాటు బాదంపాల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-వలిగొండరూరల్

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారంగా బాదంపాలను సేవా భారత్ కార్యక్రమం ద్వారా అందించడం సంతోషంగా ఉందని సేవాభారత్ వ్యవస్థాపకులు అమ్మానాన్న అనాధాశ్రమం చైర్మన్ గట్టు శంకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో రోజురోజుకు విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుండడం ప్రైవేట్ పాఠశాల వైపు ప్రజల మొగ్గు చూపుతూ ఉండడంతో పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. అందుకోసం వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో, ప్రాథమిక, మండల పరిషత్ పాఠశాలలలో ఫ్రిజ్‌లు, సంవత్సరానికి సరిపడా బాదంపాలను అందజేశారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు ఫెడరేషన్ ప్రెసిడెంట్ విరాహత్ అలీ హాజరై ఆయన మాట్లాడుతూ సేవాభారత్ కు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి, ఎంపిటిసి బండారు ఎల్లయ్య, విశిష్ట అతిథులు వలిశెట్టి లక్ష్మీ శేఖర్, ప్రముఖ గాయకులు సింహ, ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్,ఎస్ఎంసి మాజీ చైర్మన్ ఏసయ్య, చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి, వేముల హరికృష్ణ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాజ్యాంగ విలువలను బీజేపీ కాలరాస్తోంది

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్



భువనగిరిలో..

నవతెలంగాణ-భువనగిరి

దేశంలో బీజేపీ ప్రభుత్వం మతం ముసుగులో రాజ్యాంగ విలువలను కాలరాస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగంలో ఉన్న అంశాలను మారుస్తూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను సవరిస్తూ అనేక రకాల మార్పులు చేయాలపి చూస్తుందన్నారు. దీనిమీద ప్రజలు కార్మికులు యువకులు విద్యార్థులు మేధావులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, దాసరి పాండు, నాయకులు మాయ కృష్ణ, ప్రజా సంఘాల నాయకులు గడ్డం వెంకటేష్, వనం రాజు, ఈర్లపల్లి ముత్యాలు, బోడ భాగ్య, వడ్డబోయిన వెంకటేష్, లావుడ్య రాజు, బోడ హనుమంతు, మాటూరు సుశాంత్ గౌడ్, గడ్డం చాణిక్య పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో..

జిల్లా సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు జాతీయ పథకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు వేషాల అశోక్ ఎండి ఇమ్రాన్ శోభన్ బాబు ఘనబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ పతాకాన్ని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఘనబోయిన వెంకటేష్ శోభన్ బాబు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్:

మండల పరిధిలోని వడాయిగూడెం గ్రామంలో సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, గ్రామ పాఠశాల ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం, గ్రామ స్మశాన వాటిక యందు స్మశాన రుతుడైన ఆదిశూని విగ్రహాన్ని గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహ దాత ముద్దసాని వెంకటేష్ గౌడ్ మాట్లాడారు. తన తల్లి ముద్దసాని భాగ్యమ్మ పేరున విగ్రహాన్ని పెట్టినట్టు తెలిపారు. స్మశాన వాటిక శివుని విగ్రహ దాత కళ్లెం కృష్ణ గౌడ్ తన తండ్రి కళ్యాణ్ సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీల పోశెట్టి, వార్డు సభ్యులు బబ్బురి సాగర్, పబ్బాల మాధవి, శెట్టి సంతోష, పబ్బాల రమేష్, కోట పోచయ్య, కోఆప్షన్ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్, ఎశబోయిన లక్ష్మి కోట స్వామి దాసు, పంచాయతీ కార్యదర్శి ఆమని, గ్రామ పెద్దలు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల చంద్రయ్య యాదవ్, చుక్కల సత్యనారాయణ, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు బబ్బురి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట స్వామి, రాసాల నరసింహ యాదవ్, బబ్బురి సురేష్ గౌడ్ (పెద్ద), శెట్టి సుప్రీం యాదవ్, గ్రామ ప్రజలు దుర్గామాత ఉత్సా కమిటీ అధ్యక్షుడు బబ్బురి చిన్న సుమన్, ప్రధాన కార్యదర్శి నీల ఆంజనేయులు గౌడ్. కోశాధికారి గుండు రవి గౌడ్, కమిటీ సభ్యులు నోముల నరసింహ (సీఈఓ), మాటూరి శంకర్, కోట చంద్రశేఖర్ (సిఎం), సుధాకర్, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్‌లో..

బొమ్మలరామారం:

మండలంలోని తూముకుంట గ్రామంలోని నలంద ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. పాఠశాలలో



బొమ్మలరామారంలో..

ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కీర్తి, భాస్కర్ గుప్తా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజాపేట:

గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం రాజాపేట మండలాలలో వాడవాడలా ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారి దామోదర్ యాదవ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సుధాకర్ రెడ్డి, ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, సుభాష్ విగ్రహం వద్ద దాచేపల్లి శ్రీనివాసులు, మసీదు వద్ద తయాబలి, రజక వాడలో సట్టు తిరుమలేశ, పాల కేంద్రం వద్ద చైర్మన్ గాండ్ల నర్సింగరావు, గ్రామ పంచాయతీ వద్ద కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి, అంబేద్కర్ విగ్రహం వద్ద కూతురు లింగం, రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వద్ద అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం లు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, దాచేపల్లి రాజు, ఊట్కూరి అశోక్ గౌడ్, నమిల



ఆలేరు టౌన్‌లో..

మహేందర్ గౌడ్, ఉప్పల శ్రీనివాసులు, పెద్ది సంతోష్, బెజగం శ్రీనివాసులు, ఉప్పల రమేష్, నంగునూరు రాజు, ఇమ్మడి శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, బెజగం చంద్రశేఖర్, పుల్లూరు శ్రీనివాసులు తదితరులున్నారు.

భూదాన్‌పోచంపల్లి

మండల పరిషత్ కార్యాలయంలో బాల శంకర్ పోలీస్ స్టేషన్ ఎస్సై విక్రం రెడ్డి తహసిల్దార్ వీరా బాయ్ రామానంద తీర్థ యూనివర్సిటీ శ్రీలక్ష్మి ప్రభుత్వాసుపత్రిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అలాగే శాంతినికేతన్ పాఠశాల చిన్నారులచే గాంధీ సుభాష్ చంద్రబోస్ అంబేద్కర్ అల్లూరి సీతారామరాజు భరతమాత వేషధారణతో పాటు సంస్కృతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమలరెడ్డిమాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల సుధా లలిత సంధ్య శారద సంతోష సునీత అంకిత మౌనిక.ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బీబీనగర్:

గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించినారు. సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీవాణి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీధర్, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై యుగంధర్, గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ మల్ల గారు



యాదగిరిగుట్ట రూరల్..

భాగ్యలక్ష్మి శ్రీనివాస్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్ గౌడ్, జడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి, ఎంపీటీసీలు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టల శ్యామ్ గౌడ్, మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు:

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చంద్రమౌళి, పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగరాజు, తహశీల్దార్ కార్యాలయంలో శేషగిరిరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ , గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ త్రివేణి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు యూనియన్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్:

గణతంత్ర వేడుకల్లో భాగంగా చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ కేఎంవి జగన్నాథ రావు, ఎంపీడీవో కార్యాలయంలో బి సందీప్ కుమార్, ప్యాక్ కార్యాలయంలో చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి రాచకొండ పోలీస్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ వై మొగులయ్య చౌటుప్పల్ పట్టణ ఠాణాలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.దేవేందర్ పట్టణ ట్రాఫిక్ కార్యాలయంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సైదులు మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు జాతీయ జెండాలను ఆవిష్కరింపజేశారు.

మల్కాపూర్ గ్రామం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు దేప శ్యామ్ సుందర్ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు బుర్ర ముత్యాలు, ఈడ్దుల మస్తాన్ బాబు, ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్ ఉపాధ్యక్షులు రాచర్ల ఈశ్వర్, కమిటీ సభ్యులు ఎండబెట్ల మహేష్, కంచర్ల మధుసూదన్, దౌడీ రాజేష్ ఎల్లంకి దిలీప్, కలగోని వెంకటేష్, ఈంద్రశేన, నాగేష్, కేశవ్, గిరి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్:

మండల పరిధిలోని వంగపల్లిలో శుక్రవారం డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వంగపల్లి పాలకవర్గ సభ్యులు సిబ్బంది వంగపల్లి గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల పరిధిలోని మల్లాపురంలో ఎంపీటీసీ కర్రే విజయ వీరయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిఖ అరవింద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట మండల పరిషత్ కార్యాలయం శుక్రవారం, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పిటిసి తోటకూరి అనురాధ, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి, ఎడ్ల సుగుణమ్మ రాంరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి యాకుబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్:

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎస్బీఐ ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి రాజయ్య, గుండు జగన్మోహన్, వీసం యాదగిరి, కళ్లెం సత్తయ్యడి నరసయ్య, రామచంద్రయ్య, సాంబిరెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

ఉత్తమ ఎంపీడీవోగా యాదగిరి గౌడ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా నిర్వహించి ఉత్తమ సేవలు అందించిన ందుకు గాను స్థానిక ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్ కు శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, జిల్లా ఎస్పీ దీప్తి చందన , చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు పొందడం పట్ల మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు..

డీఆర్‌డీఓ శకటానికి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రదర్శించిన వివిధ శాఖలకు సంబంధించిన శకటాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శకటానికి ఉత్తమ అవార్డు దక్కింది. శుక్రవారం నిర్వహించిన శకటాల ప్రదర్శనలో చాపల చెరువుకు సంబంధించి లైవ్ ప్రాజెక్ట్, తైవాన్ జామ్ మొక్కలకు సంబంధించి ఏంత లాభం వస్తుందో రైతులకు వివరించిన తీరు, మహిళా సంఘాల సమావేశాలు, వివిధ రకాల పింఛన్లు, వాటిని అందిస్తున్న తీరును ప్రదర్శించినందుకుగాను ఉత్తమ అవార్డు దక్కింది. అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డిఆర్డిఓ పిడి. కాలిందిని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి నవీన్, ఏపీడి లు ఉపేందర్ రెడ్డి, బి.నరసింహారావు, ఏవో నిరంజన్, శివ, అయోధ్య, జీడికల్, రమణ పాల్గొన్నారు.

కార్పొరేట్ మతోన్మాద విధానాలపై పోరాడాలి

- రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలపై పోరాడాలని రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో తెలంగాణ రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాల నిరసిస్తూ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయకుండా రైతాంగ పోరాటంతో వెనక్కి తీసుకున్న మూడు వ్యవసాయ చట్టాలను తిరిగి దొడ్డిదారిన అమలు చేయాలని కుట్ర చేస్తుందన్నారు.జీఎస్టీ పనుల భారంతో లక్షలాది చిన్న చిన్న పరిశ్రమలు మూతపడి కోట్లాదిమంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. దేశంలో నిరుద్యోగం తీవ్రస్థాయిలో పెరిగిపోయిందన్నారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరగబోయే దేశవ్యాప్త గ్రామీణ బందులో ప్రజలందరూపాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య, రైతు సంఘం నాయకులు చలకాని మల్లయ్య, మర్రి వెంకటయ్య, సిహెచ్ నాగమణి, లకపాక రాజు, కోట లింగయ్య, వెంకట రంగారెడ్డి, ఒంటెపాక కృష్ణ, పరమేష్, ఇందిర, లక్ష్మి, తాజేశ్వర్, పి శశికళ, భిక్షం రెడ్డి, రాములు, వీరయ్య పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్, మోటార్ సైకిల్ల ర్యాలీ నిర్వహించారు.కార్మిక చట్టాలను కాలరాసే మోడీ ప్రభుత్వం, ప్రజాస్వామ్య వ్యవస్థను అవహేళన చేసిందని అన్నారు.ప్రభుత్వరంగ సంస్థలు కారుచౌకగా అమ్మి,అదానీ, అంబానీలకు బీజేపీ పెద్ద పీటవేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా నాయకులు అరూరి శ్రీను, సీపీఐ(ఎం) మండల నాయకులు శీలా రాజయ్య, మెట్టు నర్సింహా, సీఐటీయూ జిల్లా నాయకులు చింతపల్లి బయ్యన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెర్కు పెద్దులు, మెట్టు పరమేష్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, వివిధ ప్రజా సంఘాల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మీనారాయణ, నకిరేకంటి రాములు, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, జిట్ట స్వామి, కోనేటి రాములు, ఇద్దయ్య, రుద్రవరం మహేష్, బూరుగు శ్రీను, ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్, గట్టయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని-ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

నవతెలంగాణ-దేవరకొండ



భారత రాజ్యాంగాన్ని-ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం ఆర్డీఓ ,ఎంపీడీవో, మున్సిపాలిటీ కార్యాలయం, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ,సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ నర్సింహారెడ్డి జాతీయ పతకాన్ని ఎగరవేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ బి. శ్రీరాములు, డీఎస్పీ కార్యాలయంలో గిరిబాబు, పోలీస్ స్టేషన్లో సీఐ నాగభూషణ్ రావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటయ్య, చైర్మన్ ఆలంపల్లి నరసింహ ,తహసీల్దార్ కార్యాలయంలో సంతోష్ కిరణ్ ,ఎంపీడీవో కార్యాలయంలో శర్మ, ఎంపీపీ నల్ల గా సు జాన్ యాదవ్, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎన్విటి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, కంబాలపల్లి వెంకటయ్య ,మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ తాటి కోల్ లో రాష్ట్ర సర్పంచుల ఫోరం మహిళ అధ్యక్షురాలు, రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ,తెలంగాణ పిసిసి ప్రచార కమిటీ సభ్యులు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ, మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏడి రామనాథం, వెలుగు లో ఏ పీ ఎం యాదయ్య, గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెడ్మాస్టర్ వేదాద్రి, పద్మ ,హెచ్ డబ్ల్యుఓలు పరంజ్యోతి ,ఝాన్సీ, సైదా నాయక్ ,పు ల్యా నాయక్ , జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

ఉద్యోగ విరమణ అనంతరం చెల్లించేదే పెన్షన్

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి విరమణ పొందిన అనంతరం చేసిన సేవలను గుర్తించి గుర్తుగా ప్రభుత్వం చెల్లించేది పింఛన్ అని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆ సంఘం మండల అధ్యక్షులు పాలవరపు సంతోష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పెన్షనర్ పితామహుడు డి.ఎస్ నకార విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా పెన్షన్ దారులు ఈ వయసులో అనేక ఆరోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు.పెన్షన్ అనేది దయతో ప్రభుత్వం ఇచ్చే దానం కాదని అది పెన్షన్ దారుడు గతంలో చేసిన సేవలకు గుర్తుగా చెల్లించేదన్నారు.అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణ దాత సంకినేని స్వరూప రవీందర్‌రావుతో పాటు పలువురు విశ్రాంత ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ గ్రామ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్రావు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు,ఓరుగంటి సత్యనారాయణ విశ్రాంత ఉద్యోగులు పులుసు పుల్లయ్య, తాళ్లపెల్లి యాదగిరి, చిత్తలూరి సోమయ్య, చిత్తలూరి లింగయ్య, తాటి విజయమ్మ, ఓరుగంటి అంతయ్య,రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బెటాలియన్ సమస్యలను పరిష్కరిస్తా

- గణతంత్ర వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్



అన్నెపర్తి వద్ద గల 12 బెటా లియన్ అధికారులు, సిబ్బందికి ఒక మంత్రిగా కాకుండా ఒక స్నేహి తునిగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం అన్నపర్తి 12వ బెటాలియన్ లో జరిగిన గణతంత్ర వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ పోలీస్ అధికారులు గౌరవవందనం చేసి మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ఉత్తమ పనితీరు కనబరి చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఉత్కృష్టసేవా, కఠినసేవ, ఉత్తమసేవ పథకాలతోపాటు ప్రశంసపత్రాలను అందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మట్లాడుతూ అలుపు సలుపు లేకుండా, సెలవులు లేకుండా ప్రజలకోసం పోలీసులు నిరం తరం రక్షణగా ఉంటారని గుర్తు చేశారు. ప్రజల రక్షణ కోసం పాటు పడే పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలు బావుండాలని ఆకాక్షించా రు. బెటాలియ న్ పరిధిలో ఉన్న రోడ్డు సమస్యల గురించి అధికారు లు మంత్రిగారి దృష్టికి తీసుకురాగా తక్షణం రూ. 70 లక్షల అంచనా కలిగిన పనుల ను అప్పటికి అప్పుడే మంజూరీ చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాబోయే నెల రోజుల్లో రోడ్డు పనులను పూర్తిచేసి తానే స్వయంగా ప్రారంభిస్తానని ప్రకటించారు. మంత్రిగారి తక్షణ స్పందన పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా అనేకమంది నాయకులకు విన్నవించినా తీరని సమస్య ను 10 నిమిషాల్లో పరిష్కారించారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కామాండెంట్ ఎన్.వి. సత్యశ్రీనివాస్, అడిషనల్ కా మాండెంట్ తిరుపతి, చంద్రశేఖర్, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి నెల నుండే పెన్షన్స్ రూ.6వేలు, ఉచిత ప్రయాణం సౌకర్యం అమలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ 6000లకు పెంచి ఫిబ్రవరి నుండే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య, జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక వ్యవసాయకొత్త మార్కెట్ ఆవరణలో నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, వికలాంగులకు ఇచ్చిన ఉచిత ప్రయాణం సౌకర్యం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమిస్తామన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకాల్యాలకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను ప్రకటించాలని పేర్కొన్నారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాల నుండి వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను తెలంగాణ రాష్ట్రంలో భర్తీ చేయడం లేదన్నారు.2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సిరంచిట్టి రామారావు, జిల్లా నాయకులు కొంపల్లి వీరమళ్ళు, నాగవెల్లి కర్నాకర్, కొండయ్య, రాంకుమార్, సంతోష్, ఉమారాణి, సత్యం, బి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండను ఆదర్శంగా తీసుకునేలా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రంలోని ప్రతి జిల్లా నల్లగొండ ను ఆదర్శంగా తీసుకునేలా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ని నిర్మిస్తామని రోడ్, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా ఎస్పీ చందన దీప్తి, ఇతర ఉన్నతాధికారులతో స్కిల్ డెవలప్ మెంట్ భవన నిర్మాణంలో ఉండాల్సిన సౌకర్యాలు, కోర్సుల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్కిల్ సెంటర్ భవన శంకుస్థాపన కు ఏర్పాట్లు చేయాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు.

సాగర్ సిమెంట్ 43వ వార్షికోత్సవం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని సాగర్ సిమెంట్ పరిశ్రమ స్థాపించి 43 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం 43 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఉద్యోగులు,కార్మికులు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.పరిశ్రమ స్థాపించాను నాటి నుండి నేటి వరకు వేలాది మందికి పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పరిశ్రమ అధికారులు తెలిపారు.పరిశ్రమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి నిరంతర కట్టుబడి ఉన్నామన్నారు.సీఎస్ఆర్ నిధుల ద్వారా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తున్నామని, వికలాంగులు ట్రైసైకిళ్లు, గ్రామాలలో తాగునీరు అందించేందుకు మంచినీటి ట్రాక్టర్ ట్యాంకర్లు అందించామని గుర్తుచేశారు.ఎల్లప్పుడూ గ్రామాల అభివృద్ధికి సహకారం అందిస్తూనే ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమ సీనియర్ జీఎం మోహన్‌రెడ్డి, పరిశ్రమ సీనియర్ ప్రెసిడెంట్ ఎంపీ.రమణమూర్తి, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వి.సుబ్రహ్మణ్యం,డీజీఎం హెచ్‌ఆర్ హరిదాసు,జీఎం స్టోర్ మేనేజర్ ఆనంద రెడ్డి,పరిశ్రమ సీనియర్ అధికారి తూడివెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ తాపీ సెంట్రింగ్ వడ్డెర వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



నవతెలంగాణ-మిర్యాలగూడ

భవాని బిల్డింగ్ తాపీ సెంట్రింగ్ వడ్డెర వర్కర్స్ యూ నియన్ అధ్యక్షులు జూకంటి సత్యం ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడ ుకలు యూ నియన్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దుర్గారావు కార్యదర్శి హరికృష్ణ కోశాధికారి సైదులు సభ్యులు సీతయ్య హరి అయోధ్య మల్లయ్య శేఖర్ సైదులు సుధాకర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలంలోని 14 ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న 1,478 మంది విద్యార్థులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అన్ని ఉన్నత పాఠశాలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు బీర్ల ఫౌండేషన్ అభిమానులు విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పారుపల్లి గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు పాల చైర్మన్ కాలే నరసింహులు, ఎడ్ల శ్రవణ్ కుమార్ రెడ్డి లు కూడా పరీక్ష ప్యాడు లు వేరువేరుగా పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎస్ఎస్‌సి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పరీక్ష ప్యాడ్లు అందుకున్న విద్యార్థులు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల స్వరూప రామచంద్ర రెడ్డి, కందుకూరి నరేష్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిజూకంటి ప్రవీణ్ కుమార్, మోటే బాల మల్లేశం, జూకంటి వీరయ్య, జూకంటి జానకి రాములు, బొమ్మగాని నరసింహులు, కరుణాకర్, కందుకూరి శ్రీను,వెంకటేష్, ప్రశాంత్, సిద్దులు, రవికుమార్, మహేష్, ధోని పాల్గొన్నారు.

బడి బాగుంటే ఊరు బాగుంటుంది

- దూడ యాదిరెడ్డి పీఏసీఎస్ చైర్మన్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

బడి బాగుంటేనే ఊరు బాగుంటుందని పీఏసీఎస్ చైర్మెన్ దోడ యాదరెడ్డి అన్నారు. శుక్రవారం హైస్కూల్లో నిర్వహించిన గణతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఆయన మాట్లాడారు.తన పదవికాల జీతం మొత్తాన్ని గుజ్జ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల కు ఇవ్వనున్నట్టు ప్రకటించారు.గణతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా మాజీ సర్పంచ్ సమకూర్చిన బహుమతులను విద్యార్థులకు అందజేశారు.ఈ సంవత్సరం పదోవ తరగతి లో ఉత్తీర్ణత సాదించిన మోదటి ముగ్గిరి విధ్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందిస్తానని హామీ ఇచ్చారు.

రెండు పద్మశ్రీ పురస్కారాలు జిల్లాకు గర్వకారణం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్న పేటకు చెందిన ప్రముఖ సాహితీవేత్త రచయిత కూరెళ్ల విఠలాచార్యకి, ఆకుతోట బావికి చెందిన కేతావత్ సోమల నాయక్ ఇరువురికి పద్మశ్రీ పురస్కారం రావడం జిల్లాకు గర్వకారణం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. తన ఇంటిని గ్రంథాలయంగా మార్చి లక్షలాది విలువైన పుస్తకాలు సమకూర్చి అనేకమంది విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దడం గొప్ప విషయమన్నారు. నేటి సమాజానికి దారి చూపే గ్రంథాలను అందించారని ప్రశంసించారు. కేతావత్ సోమ్లా నాయక్ భువనగిరిలో చదువుకొని తెలుగులో ఉన్న భగవద్గీతను బంజారా భాషలోకి అనువదించడం అభినందనీయం అన్నారు. వీరితో పాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి అభినందనలు తెలిపారు. అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ ప్రస్తుత విద్యార్థులు అధ్యాపక బృందం వారికి అభినందనలు తెలిపారు. కేతావత్ సోమ్లా నాయక్ ఇదే కళాశాలలో చదవడం వారికి పద్మశ్రీ రావడం గర్వంగా ఉందని వారు పేర్కొన్నారు. వైఎల్ఎస్ బ్యాంక్ చైర్మన్ మందాడి వెంకటరెడ్డి వైస్ చైర్మన్ కొలుపుల వివేకానందతో పాటు డైరెక్టర్లు చల్లగురుగుల రఘుబాబు, సోమ రాజిరెడ్డి, నువ్వుల సుధాకర్, మంచాల ప్రభాకర్, మంచి కంటి రవి వారికి అభినందనలు తెలిపారు.

31న భువనగిరి తిమ్మాపురం గ్రామం ప్రారంభం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి తిమ్మాపురం పేరుతో ఈ నెల 31న గ్రామాన్ని ప్రారంభిస్తున్నట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బస్వాపూర్ ప్రాజెక్టులో ఇండ్లు కోల్పోయిన బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద భువనగిరి పట్టణంలో హుస్నాబాద్‌లో ఇచ్చిన ప్లాట్లను పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను పిలిపించి ఇక్కడి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలక మండల ముగిస్తున్న నేపథ్యంలో 31వ తేదిన భువనగిరి తిమ్మాపురంగా నామకరణం చేసి శిలాఫలకం వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలను కోరారు. ఫిబ్రవరి లోపు రోడ్ల, ఎలక్ట్రిసిటీ, మంచినీటికి సంబంధించిన పనులు పూర్తి చేసి నీటి లభ్యత తక్కువగా ఉన్నందున పక్కనే ఉన్న కెనాల్ నుంచి నీటిని తీసుకొచ్చే విధంగా ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. బీఎన్ తిమ్మాపురం ప్రజల అన్ని ప్యాకెజీలు కలిపి రూ.200 కోట్లు కావాల్సి వస్తుందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు, భువనగిరి ఆర్డీవో అమరేందర్, తహసిల్దార్ అంజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ భట్టు నాగిరెడ్డి, నాయకులు ఉన్నారు.

నివాళులర్పించిన డీసీసీబీ చైర్మెన్

నవతెలంగాణ-తుర్కపల్లి

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర సహకార పిక్స్ మెన్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన భూరెడ్డి సంతోష్‌రెడ్డి మాతృమూర్తి అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా బురెడ్డి సంతోష్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

బాల వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా చాటిన విద్యార్థి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రోటో టైప్ డివైస్ పాస్కల్ విధానంలో బస్సులోనికి ఈజీగా వృద్ధులు గర్భిణీ స్త్రీలు వికలాంగు లు బస్సు ఎక్కే విధానాన్ని 9వ తరగతి విద్యార్థి తన ఆలోచన విధానంలో తన తల్లిదండ్రులు పడే కష్టాన్ని చూసి ఎక్కడ వెళ్లాలన్న ఇబ్బందికరంగా మారిందని, సైన్స్ ఫేర్ బాల విజ్ఞాన కేంద్రంలో సత్తా చాటాడు. ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అడపాల వాణి మాట్లాడుతూ చింతపల్లి మండలంలోని వీటి నగర్ మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థి తోలు అజయ్, గైడ్ టీచర్ ఎం. శ్రీవిద్య, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ తయారుచేసిన ప్రోటో టైప్ డివైస్ పాస్కల్ విధానంలో బస్సులోనికి ఈజీగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, కాళ్ల నొప్పులతో బాధపడేవారన్నారు. కీళ్ల నొప్పులు కలవారు ఒక మీటనొక్కగానే ప్రవేశించే విధంగా డిజైన్ తయారు చేసినారు. ఇది మొట్టమొదట జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అయ్యారు. అనంతరం రాష్ట్రస్థాయి నుంచి సౌత్ ఇండియా కి సెలెక్ట్ అయ్యారు.. స్టేట్ లెవెల్ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా సౌత్ ఇండియా లెవెల్లో విజయవాడలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా విద్యార్థి తోలు అజయ్ గైడ్ టీచర్ ను పాధ్యాయులని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ అడపాల వాణి అభినందించారు. అనంతరం విద్యార్థి తోలు అజయ్ ను అభినందించారు. సౌత్ ఇండియా లెవెల్‌లో నల్గొండ జిల్లా నుంచి ఈ ఒక్క ప్రాజెక్టు మాత్రమే సెలెక్ట్ కావడం విశేషమన్నారు. బాల వైజ్ఞానిక్ ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థి తోలు అజయ్ మాట్లాడుతూ ఇంట్లో అమ్మమ్మ ,నాన్నమ్మ వాళ్ల బస్సు ఎక్కడానికి పడే ఇబ్బందిని గుర్తించి వీరికి ఎలాగైనా ఈజీగా బస్సు ఎక్కడానికి వీలుగా ఒక పరికరాన్ని తయారు చేస్తే బాగుంటుందనే ఆలోచనతో ఈ పరికరాన్ని తయారు చేశానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్, సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్ , ఎస్ఎంసి చైర్మన్ జంగయ్య పాల్గొన్నారు.

ఆటో బోల్తా... వృద్ధుడు మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆటో బోల్తా పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం నార్కట్ పల్లి పట్టణంలో చోటుచేసుకుంది స్థానిక ఏఎస్ఐ డి నర్సిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. టీఎస్ 05 యు బి 6510 ఆటోలో. మాండ్ర గ్రామానికి చెందిన దొండ యాదయ్య (76) గోపలాయ పల్లి నుండి నార్కట్ పల్లికి ఆటోలో ప్రయాణిస్తుండగా స్థానిక లారీ ఆఫీస్ ఎదుట డివైడర్ కు ఢీ కొట్టి ఆటో బోల్తా పడింది. తీవ్రంగా గాయపడంతో కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణకు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-సూర్యాపేట



ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణ ఉత్తమ అవార్డు అందుకున్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో జరిగిన గణంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ వెంకట్రావు చేతుల మీదుగా ఆయన అవార్డును , ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

వృత్తులు ప్రతిబింబించే విధంగా క్యాలెండర్ రూపొందించడం అభినందనీయం

నవతెలంగాణ-నల్గొండటౌన్



తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ వృత్తులు ప్రతిబింబించే విధంగా ఉన్నదని అసిస్టెంట్ డైరెక్టర్ చేనేత జౌలి శాఖ అధికారి ద్వారక్ అన్నారు. శుక్రవారం చేనేత జౌలి శాఖ కార్యాలయంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ రూపొందించిన క్యాలెండర్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేనేత జౌలి శాఖ అధికారి ద్వారక్ మాట్లాడుతూ క్యాలెండర్లో చేనేత ఉద్యమాలు, వృత్తి నైపుణ్యాలు వృత్తి రక్షణ కోసం చేయాల్సిన కార్యక్రమాలు రూపొందించుకోవడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్‌లి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం చేనేత వృత్తి రక్షణ వృత్తిదారుల సంక్షేమం కోసం బడ్జెట్లో 1200 కోట్లు కేటాయించాలని, చేనేత పవర్లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు, ఇండ్లు ఇండ్ల స్థలాలు జియో టాక్ వేసి త్రిఫ్ట్ పండు, చేనేత మిత్ర పథకం అందరికీ వర్తింప చేయాలని కోరారు. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని వస్త్రాల నిల్వలను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో ప్రభుత్వమే కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏడిఓ గోపాల్, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, రాపోలు వెంకన్న, కర్నాటి శ్రీరంగం, వనం రాములు, కటికాల వెంకటేశం, బొల్లు రవీందర్, మరియు చేనేత జౌలి శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | జనవరి 27. 2024 | www.navatelangana.com

విజేతలకు బహుమతుల పంపిణీ



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక, వ్యాసరచన, ఆటల పోటీలను నిర్వహించారు. శుక్రవారం విజేతలకు బిజిఆర్ ఫౌండేషన్ సహకారంతో బహుమతులను ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ



భువనగిరిరూరల్: భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో బద్దం రంగారెడ్డి, బద్ధము కృష్ణారెడ్డి సహకారంతో పాఠశాలకు సుమారు 60 వేల రూపాయల విలువగల సామాగ్రిని అందజేసినట్లు క్లబ్ అధ్యక్షులు పకీరు కొండలరెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్, అహుజా సౌండ్ బాక్సును పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో రోటరీ క్లబ్ సేవలు ముందున్నాయని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పాటల పోటీలు ఏర్పాటు చేయగా గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లికార్జున్, ఉప సర్పంచ్ విఠల్ వెంకటేష్, ఎంపీటీసీ సామల వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల సామాగ్రి దాత సోదరులు బద్దె కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలి

- 4లేబర్ కోడ్ లు రద్దు చెయాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి
- జిల్లా కేంద్రంలో ట్రాక్టర్, బైకు ర్యాలీ



నవతెలంగాణ-నల్గొండటౌన్

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సీఐటీయూ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల అఖిలభారత పిలుపుమేరకు శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ జిల్లా కలెక్టరేట్ నుండి ప్రారంభమై భాస్కర్ టాకీస్, పెద్ద గడియారం, రామగిరి మీదుగా బస్ స్టాండ్ వరకు కొనసాగింది. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలను కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ పేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. భారతదేశం వెలిగిపోతుంది అచ్చేదిన్ ఆగయా, ఆత్మ నిర్భర్భారత్ మేకింగ్ ఇండియా లాంటి మోసపూరిత వాగ్దానాలు ప్రకటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి నారీ ఐలయ్య కున్ రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్లో రైతాంగానికి స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా కి 50 శాతం అదనంగా వచ్చే విధంగా కనీసం మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాల నిరసిస్తూ కార్మికుల సమ్మె గ్రామీణ భారత్బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షత జరిగిన సభ లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, డీసీసీబీ మాజీ జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ హాశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, సీఐటీయూ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు నలపరాజు సైదులు, అశోక్ రెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, మన్యం బిక్షం, గండమల్ల రాములు, రావుల రవి, ఆవురేశు మారయ్య, సుంకర బోయిన వెంకన్న,నకరికంటి సత్తయ్య, లొడంగి ఉపేందర్, కాడింగ్ రవి, తెలకలపల్లి శ్రీను కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో 14 ఎంపీ సీట్లు మావే

- బీఆర్ఎస్ పదేండ్లలో రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది
- మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి



నవతెలంగాణ-పాలకవీడు

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలవబోతున్నామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.శుక్రవారం ఆయన జాన్పహాడ్ దర్గా ఉత్సవాలకు హాజరయ్యారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో పదేండ్లుగా విధ్వంసకర పాలనను కొనసాగించిన బీఆర్ఎస్కు, కేసీఆర్కు,కేటీఆర్కు ప్రజలు బాయ్బాయ్ చెప్పారన్నారు. రాష్ట్రంలో ఆ పార్టీ కనుమరుగవుతుందని జోష్యం చెప్పారు. రాష్ట్రంలో ప్రజలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకొచ్చారని, బాధ్యతాయుతంగా పరిపాలనను కొనసాగించి, ప్రజా సమస్యలను పరిష్కరించి, నిర్మాణాత్మకంగా తెలంగాణను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ లోక్సభ ఎన్నికల్లో తమకు బీజేపీకి మధ్య పోటీ ఉంటుందన్నారు.రూ.లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఏ రంగాన్ని అభివృద్ధి చేయలేదని ఆరోపించారు.మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీళ్లు ఇస్తున్నామని రోజు మాట్లాడి 40,000 కోట్లు అప్పులు చేశారని, 99శాతం ఇళ్లకు,గ్రామాలకు నీటి సరఫరా జరగలేదని నిరూపితమైంద న్నారు.రూ. 94 వేల కోట్లు అప్పులు తీసుకొచ్చి కాళేశ్వరం కడితే పిల్లర్లు కుంగుతున్నాయని, 58 వేల కోట్లు సివిల్ సప్లై పైన, విద్యుత్ రంగంపై రూ.90 వేల కోట్ల రూపాయల అప్పులు మోపి అసమర్థ ప్రభుత్వాన్ని నడిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని కిష్టపట్టే ప్రాంతం మొత్తం నీటిఎద్దడితో అల్లాడుతుందని, మరి వీళ్ళు ఇచ్చిన మిషన్ భగీరథ నీళ్ల ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తాను మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో కట్టిన లిఫ్టులను, వాటి నిర్వహణను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు.ప్రజల అవసరార్థం కొత్త లిఫ్టుల నిర్మాణాన్ని, ఇప్పటికే ఉన్న లిఫ్టుల నిర్వహణను తాము చేపట్టి రైతుల కష్టాలు తీరుస్తామని హామీ ఇచ్చారు. పాలకవీడు మండలంలోని గిరిజనతండాలు, కృష్ణానది పరివాహక గ్రామాలన్ని నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నయన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కృష్ణానది నుండి లిఫ్టులు నిర్మించటమేనని, ఎంపీపీ గోపాల్నాయక్, జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా పోరాడిన కమ్యూనిస్టు నేత వర్థెల్లి రాములు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్రెడ్డి



నవతెలంగాణ-తుంగతుర్తి

నమ్మిన సిద్ధాంతం మీద నిలబడుతూ కడదాకా కమ్యూనిస్టు బిడ్డగా బ్రతికిన ఒక ఆదర్శమైన కమ్యూనిస్టు ఈరోజు నుండి మనకు దూరం కావడం విచారకరమైన విషయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్రెడ్డి అన్నారు.శుక్రవారం తుంగతుర్తి మండలంలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో మరణించిన తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, కమ్యూనిస్టు ముద్దుబిడ్డ వర్థెల్లి రాములు అంతిమయాత్రకు హాజరై ఆయన మాట్లాడారు.రాములు బీఎస్రెడ్డి,మల్లు స్వరాజ్యం సన్నిహిత్యంలో ఉంటూ తుంగతుర్తి పరిసర ప్రాంతాలలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన చరిత్ర ఆయన సొంతమని కొనియాడారు. దున్నేవానికి భూమి, గీసేవారిదే చెట్టు అంటూ భూస్వాముల ఆగడాలను ఎదిరించిన ధీరుడన్నారు.ఎంతో మంది పార్టీలు మారినా, ఎన్నో ప్రలోభాలకు గురిచేసినా తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఈ ప్రాంత ప్రజలను చైతన్యపరిచి హక్కుల సాధన కోసం కడదాకా పోరాడిన వీరుడన్నారు. రాములు మరణం సీపీఐ(ఎం)కు తీరనిలోటన్నారు.ఆయన భౌతికంగా లేకున్నా ఆయన ఆశయాలు భవిష్యత్ తరానికి ఆదర్శప్రాయంగా ఉంటాయన్నారు.వారి కుటుంబానికి పార్టీ జిల్లా కమిటీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ జోహార్లర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు ,జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, కందాల శంకర్రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కిషన్రావు, తుంగతుర్తి వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, సీపీఐ(ఎం) నాయకులు పల్లా సుదర్శన్,తాటి విజయమ్మ, ఓరుగంటి అంతయ్య, ముత్తయ్య, ఎల్లయ్య,జోగునూరి దేవరాజ్, బోనాల వెంకన్న, జర్పుల్ల లింగయ్య గ్రామ సర్పంచ్,బంధుమిత్రులు పాల్గొన్నారు.

డా.బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి అజరామరం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ -నకిరేకల్

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ స్ఫూర్తి అజరమామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కొనియాడారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంఘాలు, ప్రైవేటు యూనియన్లు ఏర్పాటు చేసిన జాతీయ పతకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య యోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవించేందుకు తోడ్పడిన గొప్ప భక్తులందరి స్మారక దినోత్సవంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింసా, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ప్రజలే స్వయం పాలకులై తమ ప్రభుత్వాలను నిర్దేశించుకునే సర్వసత్తాక సార్వభౌమాధికారం భారత దేశ ప్రధాన లక్షణమన్నారు. భిన్న సంస్కృతులు, విభిన్న సాంప్రదాయాలు, విలక్షణమైన సామాజిక భిన్నత్వంతో కూడిన ఏకత్వాన్ని ప్రదర్శిచడమే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత దేశం యొక్క గొప్పతనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం

- వ్యకాస జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-కోదాడరూరల్

కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వర్గం ఐక్యమై కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని గద్దెదించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.శుక్రవారం పట్టణకేంద్రంలో సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం నియోజకవర్గ కమిటీల ఆధ్వర్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ టాక్టర్స్, ఆటో, మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన సభలో ఆయనమాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాల వలన అవలంబిస్తున్న కార్పోరేటు మతోన్మాద విధానాల మూలంగా దేశంలోని కార్మిక వర్గం రైతాంగం పేద ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కుదించడం జరిగిందని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు.అదేవిధంగా రైతులకు ఉరితాడు బిగించే విధంగా తీసుకొచ్చిన 3 రైతు వ్యతిరేక నల్లచట్టాలను దేశంలోని రైతాంగం పోరాటం ద్వారా వెనక్కి తీసుకున్నట్లే తీసుకొని మళ్లీ వాటి అమలకు ప్రయత్నం కొనసాగిస్తుందని విమర్శించారు.రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను తగ్గించి వ్యవసాయ కార్మికులను మోసం చేస్తుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ప్రజల మధ్య కులాలు , మతాల పేరుతో చిచ్చు పెడుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని అందులో భాగంగానే దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను , ఇబ్బందులను పక్కదారి పట్టిస్తూ రాజకీయ లబ్ది కోసం ఇంకా పూర్తిగా నిర్మాణం కానీ అయోధ్య రామ మందిర ప్రతిష్ట పేరుతో ముందుకొస్తుందన్నారు.సీఐటీయూ జిల్లా నాయకులు మిట్ట గనుపుల ముత్యాలు అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లానాయకులు దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండసత్యనారాయణ, చందా చంద్రయ్య, షేక్ సైదా, వేనేపల్లి వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాస్, బాలేమియా, మరియన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సోమపంగా జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, రాపోలు సూర్యనారాయణ, నాగటి చినరాములు, జంపాల స్వరాజ్యం, సిఐటియు జిల్లా నాయకులు బచ్చల కూర స్వరాజ్యం, బొమ్మగాని వెంకటేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు గడ్డంవినోద్, వెలుగు మధు, చేగువేరా, తుమ్మ సతీష్, నాయకులు జూలకంటి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూరెళ్లకు పద్మశ్రీ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన చెరుపల్లి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రముఖ కవి,డా,కూరెళ్ళ విఠలాచార్యులు కు పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం పట్ల సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు చిట్యాల లో శుక్రవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పద్మశ్రీ పురస్కారం అందుకోనున్న డా.కూరెళ్ళ విఠలాచార్య కు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.తమ ఇంటినే గ్రంథాలయం గా మార్చి, ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన కవి విఠలాచార్య పురస్కారానికి అన్ని రకాలుగా అర్హులు అని కొనియాడారు.



భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి

- ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ అక్కనపెల్లి మీనయ్య

నవతెలంగాణ-నల్లగొండటౌన్

భారత రాజ్యాంగ పొలాలు అందరికీ అందాలని ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య అన్నారు.జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినోత్సవం గా జనవరి 26న జరుపుతున్నామని చెప్పారు. ఎందరో మహనీయులు పోరాడి సాధించుకున్న స్వతంత్ర ఫలాలను దేశ ప్రజలందరికీ అందించడంలో నేటి పాలకులు విఫలమవుతున్నారని చెప్పారు. కుల మత ప్రాంత లింగ వివక్ష లాంటి జాడ్యాలు నేటికీ దేశంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందే విధంగా నేటి పాలకులపై ఒత్తిడి చేయాలని యువత, విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పి నర్సిరెడ్డి, సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, గ్రంధాలయ ఇంచార్జ్ పి యాదగిరి, పాలడుగు నాగార్జున, ప్రభావతి, ఎండి సలీం, తుమ్మల పద్మ, గంజి మురళీధర్, మల్లం మహేష్, నలుపరాజు సైదులు, బొల్లు రవీంద్ర కుమార్, కంప్యూటర్ ఫ్యాకల్టీ పి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి : ఆర్డీవో



నవతెలంగాణ-దేవరకొండ

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డిఓ బి .శ్రీరాములు కోరారు. శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2020 నవంబర్ 1వ తేదీలోపు డిగ్రీ పూర్తి చేసుకున్న వారందరూ ఫిబ్రవరి 6వ తేదీ వరకు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. గతంలో ఓటు హక్కు నమోదు చేసుకుని ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసిన వారందరూ తిరిగి మళ్లీ ఫామ్ 18 ద్వారా ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో గత సంవత్సరం డిసెంబర్ 30 నుండి ఓటు నమోదు ప్రారంభమైనప్పటికీ 90 వేలు పైన ఓటు హక్కు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గత ఎన్నికలలో 5 లక్షలకు పైగా పట్టభద్రుల ఓట్లు ఉన్నాయన్నారు. దేవరకొండ డివిజన్లో 4135 మంది పట్టభద్రుల ఓటు కోసం దరఖాస్తులు వచ్చాయన్నారు .ఆన్లైన్లో ద్వారా లేదా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. జీవో నెంబర్ 536 ద్వారా అన్ని యూనివర్సిటీల లో చదివిన పట్టభద్రుల లిస్టు ప్రకటించినట్లు తెలిపారు .ఫిబ్రవరి 24వ తేదీన మొదటి లిస్టు ప్రకటించి తప్పొప్పులను సరిచేయునట్లు తెలిపారు. ఏప్రిల్ 4వ తేదీన చివరి లిస్టు ప్రకటించనున్నట్లు తెలిపారు. బోగస్ ఓట్లు లేకుండా అధికారులు విచారణ చేపట్టి ఓటు నమోదు చేయనున్నట్లు తెలిపారు.



గ్రంథాలయాన్ని ప్రారంభించిన సర్పంచ్

చౌటుప్పల్రూరల్: చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం పైన నిర్మించిన రూ.7,80 లక్షల దివీస్ నిధులతో నిర్మించిన లైబ్రరీని శుక్రవారం సర్పంచ్ చౌట వేణుగోపాల్ గౌడ్ ఎంపీటీసీ సభ్యురాలు తడక పారిజాత మోహన్ ప్రారంభించా రు. సర్పంచ్ ఎంపీటీసీలు మాట్లాడుతూ దివీస్ యజమాన్యం మాగ్రామ అభివృద్ధికి విద్యాభివృద్ధికి ఎంతగానోతో డ్పాటు అందించిందని చెప్పారు. గ్రామంలో నిరుద్యోగులు విద్యార్థులు ప్రతిఒక్కరు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీరంగం అంబాలు వార్డు మెంబర్లు గంగాపురం నగేష్, ఎం, అరుణ, స్వాతి, బి.వాణి, పి.లావణ్య,ఏ. లలిత, వై.సుమలత, జి. లింగేశ్వర్, బి.శ్రీనివాసులు, పి.యాదయ్య ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్ గౌడ్ గ్రామ పెద్దలు పి నరసింహ, పి.ఆంజనేయులు, కుమార్, టి.కోటేశ్వర్ దివీస్ సిఎస్ ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

చండూరు ఎమ్మార్వో రవీందర్ రెడ్డికి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-చండూరు



చండూరు ఎమ్మార్వో రవీందర్ రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ సేవలు అందించినందుకు గాను 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా పోలీస్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, ఎస్పీ చందన దీప్తి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్కు , ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చండూర్ ఆర్డీవో కార్యాలయంలో దామోదర్ రావు, ప్రజాప్రతిథులు శాలు తో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దోటీ సుజాత వెంకటేష్, ఎంపీటీసీ పల్లి వెంకన్న, డిప్యూటీ తాసిల్దార్ వరప్రసాద్, సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్య, నల్లగంటి మల్లేష్, బూత్ రాజు ఆంజనేయులు, బ్రహ్మం, కలెట్ల మారయ్య,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యతలేని రోడ్డు నిర్మాణం.. ప్రయాణికులు ఆగమాగం..

- ప్రమాదాలకు నిలయంగా రహదారి

నవతెలంగాణ-కోదాదరూరల్

నాణ్యతలేని రోడ్డు నిర్మాణం చేపట్టడంతో అనేక ప్రమాదాలకు ఆ రహదారి నిలయంగా మారింది.దీంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.మండలపరిధిలోని తొగర్రాయి విద్యుత్సబ్స్టేషన్ నుంచి కూచిపూడి రోడ్డు వరకు గత ప్రభుత్వం మే నెలలో చేపట్టిన నిర్మాణం ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మించారు.ప్రభుత్వ కాల పరిమితి అయిపోతుందని బిల్లులు ఏదో ఒక విధంగా కాజేయాలను ఈ నిర్మాణం చేపట్టినట్టుగా ఉంది.రోడ్డుకు ఇరువైపులా మార్జిన్ లేకుండా చేసిన ఈ నిర్మాణం ప్రమాదాలు జరగడానికి అత్యంత అవకాశం ఉంది. అసలే సింగిల్ రోడ్డు ఇరువైపులా మార్జిన్ కూడా లేదు ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు రోడ్డు దిగడానికి అవకాశం లేని విధంగా ఈ రోడ్డున నిర్మించారు.అంతేగాక నిర్మాణం మొదలవ్వకముందే



నిర్మించాల్సిన కల్వర్టులను నిర్మాణం దాదాపు 90శాతం పూర్తయిన తర్వాత నిర్మించడంతో కల్వర్టులు నిర్మించిన ప్రదేశంలో రోడ్డు కుంగడం వల్ల గోతులు ఏర్పడ్డాయి.రాత్రిపూట ప్రయాణించే ప్రయాణికులకు ఈ గోతులు కనపడకపోవడం వల్ల ప్రయాణికులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు.ఇటీవలే మండలానికి చెందిన విద్యుత్ లైన్మెన్ ఈ రోడ్డు మీదనే ప్రమాదానికి గురై మరణించడం జరిగింది.అంతేకాక రోడ్డు నిర్మాణంలో శాస్త్రీయ ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఆరు నెలలు కూడా గడవకముందే ఇరువైపులా కొట్టుకుపోయి గుంతలు ఏర్పడ్డాయి.. దీనికి తోడు మిషన్ భగీరథ పైపులైన్ల కోసం రోడ్డు పక్కనే తొవ్విన గుంతలు సరిగా పూడ్చక పోవడం వల్ల రోడ్డు కృంగిపోయి మరిన్ని గోతులు ఏర్పడుతున్నాయి.. రోడ్డును నిర్మించేటప్పుడు కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం అన్ని నాణ్యత ప్రమాణాలు పాటించి చేసినప్పుడు అధికారులు పరిశీలించి మాత్రమే చెల్లించే బిల్లులు ముందుగానే (చెల్లించినట్టున్నారు). ఆర్అండ్బీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారు.దీనిపై ప్రయాణికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన విధంగా మరమ్మత్తులు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు..



ప్రమాదాలకు నిలయంగా రహదారి

కిరణ్ స్వైరో చెరుకుపల్లి కాపుగల్లు గ్రామం



ఈ రోడ్డు నిర్మాణాన్ని మొదటి నుండి గమనిస్తున్నాను. డ్యూటీ నిమిత్తం రోజూ ఇదే రోడ్డుపై ప్రయాణిస్తుంటాను.నా కళ్ళ ముందరే మూడు యాక్సిడెంట్లను చూశాను.రోడ్డుకు కొంచెం కూడా మార్జిన్ ఇవ్వకపోవడం అత్యంత దారుణం. కల్వర్టు నిర్మించిన దగ్గర రోడ్డు కుంగి ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు కొంచెం కూడా పట్టించుకోవడం లేదు.రోడ్డు నిర్మాణాన్ని నిశితంగా గమనిస్తే ఇంజనీర్లు దీనిపై కొంచెం కూడా కసరత్తు చేసినట్టు కనిపించడం లేదు.. ఏమాత్రం శాస్త్రి అవగాహన లేని వాళ్ళు నిర్మాణం చేసినట్టు అనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన విధంగా మరమ్మతులు చేయించాలి.

ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలంలోని పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ వెంకటిరెడ్డి, ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మల్సూర్‌నాయక్,తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏఓ దివ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ బ్యాంక్‌లో పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీఓ సంజీవ, ఏపిఓ ఈశ్వర్, ఆర్ఐ అంజయ్య, సర్వేయర్ బూర వెంకటేశ్వర్లు, ఇందిరకుమార్, స్వామి, ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో, చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నవిల వెంకట మురళి ఆర్థిక సహకారంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు నోట్‌బుక్స్ , పెన్నులు పంపిణీ చేశారు.అంగన్వాడీ విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇరుగు మనిషా, పంచాయతీ కార్యదర్శి నాగుల్ మీరా, ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, షఫీ అంగన్వాడీ టీచర్లు మంగతాయమ్మ, సరస్వతి,ఆశావర్కర్ అనిత ,ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాములు, అంజయ్య చైతన్యప్రగతి యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పాలకవీడు: మండలకేంద్రంలోని ఎంపీడీఓ,తహసీల్దార్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల అధికారులు వెంకటాచారి, శ్రీదేవిలు జాతీయ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్,జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్,ఎంపీటీసీలు దొంగల వెంకటయ్య మీసాల ఉపేందర్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండలవ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని



మునగాలలో..

పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలలో త్రివర్ణ పతాకాన్ని వివిధ శాఖల అధికారులు ఆవిష్కరించారు.తుంగతుర్తి సివిల్‌కోర్టు ఆవరణలో జడ్జి ప్రశాంతి, తహసీల్దార్ కార్యాలయంలో యాదగిరిరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్,ఎంపీడీవో కార్యాలయంలో భీమ్‌సింగ్‌నాయక్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ జగ్గునాయక్, విద్యాశాఖ కార్యాలయంలో బోయిని లింగయ్య, వెలుగు కార్యాలయంలో ఏపీఎం నరసయ్య ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో కృష్ణ, ప్రాంతీయ పశు వైద్యశాలలో రవి ప్రసాద్, సామాజిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సూపరిండెంట్ నిర్మల్‌కుమార్, రైతు సేవ సహకార సొసైటీలో సీఈఓ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. మండలకేంద్రంలోని కాంప్లెక్స్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్,మండల కేంద్రంలోని వివిధ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాళ్లు ఎగురవేయగా, కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు గుడిపాటి నరసయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు తాటికొండ సీతయ్య, బీజేపీ కార్యాలయంలో అధ్యక్షులు గాజుల మహేందర్, సీపీఐ(ఎం) కార్యాలయంలో కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ త్రివర్ణ పతాకన్ను ఆవిష్కరించారు.మండలపరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు యువజన సంఘాల అధ్యక్షులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మూడు రంగుల జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్‌కమిటీ చైర్మెన్ సురేందర్‌నాయక్, సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్ పాల్గొన్నారు.

నూతనకల్: మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని ఆయా గ్రామాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఇందిరా,స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ రాములునాయక్,పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆశ్రిత, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు డాక్టర్ ఎస్ కె నాగుల్‌మీరా ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఆరాధ్య ఫౌండేషన్ మండల నాయకులు ఎర్రాజు కృష్ణ ,కాంగ్రెస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, నాగార్జున హై స్కూల్ లో కరస్పాండెంట్ మారగాని వెంకటగౌడ్, విజయ మేరీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సబీనా, ఆయా గ్రామాలలోని ప్రాథమిక, ఉన్నత,జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ప్రత్యేకించి నాగార్జున, విజయ మేరీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ త్యాగవీరుల వేషధారణలను ధరించి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు వేసిన వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడలను నిర్వహించగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, గోరుగంటి ఉషారామ్‌కిషన్‌రావు, గుర్రం సత్యనారాయణ బొల్లెపల్లి అశోక్,ఎంపీటీసీలు పన్నాల రమ మల్లారెడ్డి, గార్లుల రజితలింగరాజు,సజ్జన్‌నాయక్ ఏర్పుల నరేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్,పీఏసీఎస్‌లో కుంట్లసురేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.అంజిరెడ్డి విద్యుత్ కార్యాలయంలో ఏఈ శ్రీకాంత్, ప్రాథమిక వైద్యశాలలో పశువైద్యాధికారులు డాక్టర్ అర్జున్, ఏపీఎం మల్లేష్, ఏపీవో ఉపేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.కాంగ్రెస్ కార్యాలయంలో మండలఅధ్యక్షులు మోరపాక సత్యం జెండాను ఆవిష్కరించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ భైరబోయిన సునీత రామలింగయ్య జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్,ఏఈ అశోక్ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలో వాడ వాడల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో మూడు రంగుల జెండా ఎగురవేశారు.పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఆయా కార్యక్రమంలో తహసీల్దార్‌మంగ,ఎంపీడీవో మామిడి జానకిరాములు, ఎంపీపీ మూడవపార్వతి, జెడ్పీటీసీ జగన్‌నాయక్, గ్రామాల సర్పంచులు మన్నెం శ్రీనివాసరెడ్డి,కోలవాలం లక్ష్మీ నర్సింహరాజు, మాజీ సర్పంచులు కోలాహలం కృష్ణంరాజు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లోనూ కోర్టులోను 75వ గణతంత్ర వేడుకలను ఘనంగానే నిర్వహించారు ఆర్డీవో కార్యాలయ ఆవరణలో జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపాలిటీలో కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసరెడ్డి కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి జిట్ట శ్యామ్‌కుమార్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి,పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రామలింగారెడ్డి, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ నాగార్జునరెడ్డి, సీడీపీఓ కార్యాలయంలో సీడీపీఓ విజయలక్ష్మి, ఎంపీపీ కార్యాల యంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ లావణ్య రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నర్సింహారావు జాతీయ జెండాలు ఎగరవేశారు.వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలు,కళాశాలలోనూ ఆయా సంస్థలు నిర్వాహకులు జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు వివరించారు.

తిరుమలగిరి : కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, బీఆర్ఎస్ కార్యాలయంలో సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో రమణారెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉమేషాచారి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండడి పద్మారెడ్డి,



హుజూర్‌నగర్‌లో..

జర్నలిస్టుల ఆధ్వర్యంలో సుంకరిసుధీర్, పలు సంఘాల ఆధ్వర్యంలో, కళాశాలల్లో, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, జెడ్పీటీసీ అంజలి రవీందర్, మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోతె: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలో హైదరాబాద్ శాంతినికేతన్ మామిండ్లగూడెం శ్రీ వెంకటేశ్వర రావిపాడు ఉషోదయ శ్రీ సాయివంశీ మోడల్ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి ,తహసీల్దార్ ఎన్.టీ.ప్రకాశ్‌రావు, ఎంపీడీవో హరిసింగ్‌నాయక్,సూపరింటెండెంట్ వెంకటాచారి, డీటీ సూరయ్య, ఏపీఓ మహేష్, ఏపీఎం నర్సింహ, మున్సూర్‌అలీ, అజయ్ వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ ఎండి.జానిమియా,నాగేశ్వర్‌రావు, బాలాజీ పాల్గొన్నారు.

నేరేడుచర్ల: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి. పరమేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సైదులుగౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకరయ్య వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి టి.సన్నీ, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏవో ఎస్‌కె జావేద్, శాఖ గ్రంథాలయంలో చైర్మెన్ మార్కండేయ జాతీయజెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన గావించారు. అనంతరం మిఠాయిలు పంచారు. చిన్నారులు దేశ నాయకులైన గాంధీజీ, నెహ్రూ భరతమాత మదర్‌థెరిస్సా మొదలగు వేషధారణతో ఆకట్టుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ లక్కుమల్లజ్యోతి,జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, పీఏసీఎస్ చైర్మెన్ దొండపాటి అప్పిరెడ్డి, తాళ్ల సురేష్‌రెడ్డి, గజ్జల కోటేశ్వరరావు,సిద్ధంగం రామకృష్ణ, సత్యనారాయణ, సత్యనారాయణరెడ్డి, జగన్నాథచారి పాల్గొన్నారు.

మునగాల: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా కార్యాలయాల్లోపలువు రు అధికారులు సింగిల్ విండో చైర్మన్లు జాతీయ జండాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు,గణపవరం,తాడువాయి,ఆకుపాముల, మునగాల సింగిల్ విండో చైర్మన్లు చందా చంద్రయ్య,తొగరు సీతారాములు,వల్లపురెడ్డి రామిరెడ్డి, కంది బండ సత్యనారాయణ, జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఎంపీపీ ఎలకా బిందు నరేందర్ రెడ్డి,మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్, మండల వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్ కుమార్, మునగాల పంచాయతీ కార్య దర్శి కొల్లు శ్వేత, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సాయిఈశ్వరీ,ఎస్ఐ లోకేష్,గ్రంథాలయ అధికారిణి లలితాదేవి పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయశ్రీ, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు, ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆర్డీఓ సూర్యనారాయణ,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సాయిగౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరుకాగా అధ్యక్షులు ఎమ్మెల్యేకు పూల బొకే అందజేసి స్వాగతం



కోదాడలో...

పలికారు.ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. పబ్లిక్‌క్లబ్ ఆవరణలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, బులియన్ మర్చంట్ ప్రధాన కార్యదర్శి ఉప్పుల శ్రీను, మేకల.నరేష్,ఆరె. నవీన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఈదయ్య,తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణ శ్రీ,వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి శ్రీధర్,శాఖా గ్రంథాలయంలో శాఖ గ్రంథాలయ అధికారి ఎడవెల్లి సర్వయ్య, పశు వైద్యశాలలో పశువైద్యాధికారి వీరారెడ్డి ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నవ్య, గ్రామపంచాయతీ కార్యాలయం, జెడ్పీహెచ్ఎస్,పీఎస్ పాఠశాలలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పిఎస్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి నిర్వహించుకున్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ గ్రామాలలో అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ మండడి మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఏవో కృష్ణ సందీప్, పిఏసిఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, ఎఎస్సై శ్రీరాములు , ఏపీఎం అజయ్‌నాయక్, సర్పంచ్ తూముల శ్వేతసురేష్‌రావు, ఏఈఓ సంధ్యపాల్గొన్నారు.

నాగారం: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.బ్రహ్మయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జి.శోభారాణి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో బి.బాలునాయక్, పంచాయతీ రాజ్ కార్యాలయంలో డీఈఈ కొండయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ వెంకటయ్య, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో గణేష్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సబ్ ఇంజనీర్ నసీర్‌బాబా, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ హర్షవర్ధన్, పశువైద్యశాలలో డాక్టర్ బత్తుల కుమార్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం శోభారాణి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కుంట రమేష్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మంచినీళ్ల మహేందర్, ఆయా గ్రామపంచాయితీల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, డీటీ షాహిన్‌భేగం, ఎంపీవో ధార శ్రీనివాస్, ఆర్ఐలు లక్ష్మీనర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ ముత్తయ్య, ఏఈవో సాయిరాజ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

చింతలపాలెం: గ పోలీసు రానాలో ఎస్సై సైదిరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జగదీష్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ స్వప్న, ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, జడ్పిటిసి చింతిరెడ్డి చంద్రకళ సైదిరెడ్డి, ఏపిఎం స్వరూప రాణి, నీలిమ, సంధ్య ఎఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వనజ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కవితారెడ్డి, పోలీసే స్టేషన్లో ఎస్ఐ వెంకటరెడ్డి, సంఘబంధం కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, వైస్‌ఎంపిపి గుత్తికొండ ప్రమీలరమణారెడ్డిపాల్గొన్నారు.

మద్దిరాల : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు అమీన్‌సింగ్, పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్సై నాగయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సరోజ, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏఓ, కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఏ రజాక్,గ్రామ సర్పంచులు,కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి,బరపటి ఉపేందర్,దామెర్ల వెంకన్న, ఇంతియాజ్ ఖాతూన్ జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి,పాలబిందెల శ్రీను, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాచ్చిపాల వెంకన్న,కొమ్ము వెంకన్న,సురేష్,అమృత మల్లు, ఉపేందర్ పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకంలో సమస్యలు

నవతెలంగాణ-సూర్యాపేట

మహాలక్ష్మి పథకంలో ఎదురవుతున్న సమస్యలు, ఓటీ డ్యూటీలను రద్దు పర్చి స్పెషల్ ఆఫ్, డే అవుట్, నైట్ అవుట్ డ్యూటీలు ఏర్పాటు చేయాలని స్టాఫ్,వర్కర్స్ ఫెడరేషన్ శుక్రవారం విజ్ఞప్తి చేసింది. డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక డిపోలో డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్,భాను, ఇంద్ర యాదగిరి, లింగయ్య సురేష్,యుగంధర్, శోభన్, శ్రీనివాస్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి

ఇటీవల సిలిండర్ గ్యాస్ లీకై మండల పరిధిలోని ఏనేకుంట తండా గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన బానోత్ అమ్మ,జ్యోత్స్న తీవ్ర గాయాలతో హాస్పటల్లో చేరి చికిత్స పొందుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామేలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శుక్రవారం వారి ఇంటికి వెళ్లి మృతుల చిత్రపటాల వద్ద పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని,అధైర్య పడవద్దని భరోసనిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు, ఓరుగంటిసత్యనారాయణ,పట్టణఅధ్యక్షులు ఉప్పుల రాంబాబు పాల్గొన్నారు.



ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

• అదనపు కలెక్టర్ ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఆదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్.ప్రియాంక శుక్రవారం సూర్యాపేట జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆమె త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.జిల్లా అభివృద్ధికి అందరూ తోడ్పడాలని ప్రభుత్వం అమలుపరుస్తున్న ఆరు పథకాలను ప్రజలకు అందేలా ప్రతి ఒక్కరం కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటరెడ్డి, డీడబ్ల్యూ జ్యోతిపద్మ,జిల్లా పశు వైద్య అధికారి డి.శ్రీనివాస్, ఎస్సీ అభివృద్ధి అధికారి శిరీష, కలెక్టరేట్ సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మృతి

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇమ్మారెడ్డి సౌక్యమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది.కాంగ్రెస్ మండలఅధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి మృతురాలి మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న,సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ-2 పన్నాల రమా మల్లారెడ్డి, జిల్లా నాయకులు కట్టమల్లారెడ్డి,కళ్లెం కృష్ణారెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి,బండపల్లి సాగర్,చురకంటిచంద్రారెడ్డి, జటంగి గణేష్ యాదవ్, బండపల్లి యాదగిరి,మాదిరెడ్డి మోహన్‌రెడ్డి,ఇరుగు యాకస్వామి,నకిరేకంటి మధు, సామ ఉపేందర్‌రెడ్డి,నెల్లుట్ల మహేష్,ఎండ్లపల్లి వెంకన్న, మద్దెల సురేందర్,గుండాల దేవలింగం పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజు వేషధారణలో తొట్ల రిషిగౌడ్

నవతెలంగాణ-తుంగతుర్తి

గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో కనిపించారు.. తొట్ల సుధాకర్ మంజుల దంపతుల కుమారుడు తొట్ల రిషి గౌడ్ అల్లూరి సీతారామరాజు వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నాడు.ఈ సందర్బంగా రిషి గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో మన్యం వీరుడు,విప్లవ జ్యోతి,అల్లూరి సీతారామరాజు చూపించిన ధైర్యసహసాలు,ప్రాణత్యాగం భావితరాలకు స్పూర్తినిస్తాయని అన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొరకే 27 సంవత్సరాలకే తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అన్నారు.



వైభవంగా మెహబూబా సుభాని ఉర్సు

• పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో భక్తులకు కులమతాల కతీతంగా కొలువుతీరిన మెహబూబా సుబాని దర్గా ఉర్సు ఉత్సవాలు నిర్వాహకులు గోపగాని వెంకటేశం, గోపగాని హుస్సేన్, గురవయ్య, సైదులు, లక్ష్మీనారాయణ, గోపగాని సందీప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు మండలంతో పాటు వివిధ మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో దర్గా ప్రాంగణం భక్తులతో పోటెత్తింది నిర్వాహకులు నేరేడుచర్ల మండలం జాన్‌పహాడ్ దర్గా నుండి గురువారం రాత్రే పవిత్రగంధాన్ని తీసుకువచ్చి వారి ఇంటి వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి అనంతరం గ్రామంలో ఊరేగింపుగా గంధాన్ని భక్తుల కోలాహలంతో బాజాభజంత్రీల నడుమ దర్గా వద్దకు తీసుకురావడంతో భక్తులు ఒక్కసారిగా గంధాన్ని అందుకోవడం కోసం పెద్ద తోపులాట జరిగింది.మెహబూబా సమాధిపై పానశాల వేచి గంధాన్ని ఉంచి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి అనంతరం ముజావరి షేక్ సైదులు భక్తులకు పవిత్ర గ్రంథాన్ని అందించారు. అదేవిధంగా దర్గా వద్ద వెలిసిన నాగదేవతకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉర్సు సందర్భంగా తినుబండారాల షాపులు అధిక సంఖ్యలో వెలిశాయి. వివిధ గ్రామాలకు మండలాలకు చెందిన భక్తులు వారి మొక్కులో భాగంగా మేకలను, కోళ్లను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకుని బంధుమిత్రులతో విందులను ఆరగించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





భక్తి శ్రద్ధలతో దర్గా ఉర్సు ఉత్సవం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని పెద్దగుట్ట వద్ద సయ్యద్ జాన్‌పాడ్ షేక్ బావ వర్షం అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. హజరద్ సయ్యద్ జాన్‌పాడు బాబా దర్గా గంధం ఊరేగింపు ప్రతి ఏటా ఉర్సుఉత్సవం కార్యక్రమంలో ఏడాది కూడా పెద్దదర్గా నుండి సాయంత్రం ఐదు గంటలకు ఖాజానసీరుద్దీన్ దర్గా నుండి ముస్లిములు గంధం పాత్రలను తలపై పెట్టుకుని డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లారు.పకీర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్త వెన్న శ్రీకాంత్‌రెడ్డి, సాయి నిఖిల్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, ముజవర్ హబీబ్, జానీ, రబ్బాని, బషీర్, అక్బర్, రహమద్ పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ దర్గాలో మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-పాలకవీడు

జానపహాడ్ దర్గా ఉర్సు కార్యక్రమంలో హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు.దర్గా ముజావర్లు ఆయనకు గంధంఎత్తి జట్టి కట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, పాలకవీడు పీఏసీఎస్ చైర్మెన్ యరెడ్ల సత్యనారాయణరెడ్డి, సర్పంచులు లక్ష్మీనారాయణ, నంబూరు కృష్ణారెడ్డి, విజయ్, ఆ పార్టీ యూత్ నాయకులు సతీష్, మరియదాస్, మండల కార్మిక విభాగం అధ్యక్షుడు కత్తి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

అసలైన ఉద్యమకారులకు కాంగ్రెస్‌లోనే సరియైన న్యాయం

నవతెలంగాణ-మద్దిరాల

అసలైన ఉద్యమ కారులకు కాంగ్రెస్ పార్టీలోనే సరియైన న్యాయం జరిగిందని యువజనకాంగ్రెస్ జిల్లా నాయకులు వల్లపు రమేష్ యాదవ్ అన్నారు.75వ గణతంత్ర వేడుకల అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేసీఆర్ నిరంకుశపాలనలో తెలంగాణ ఉద్యమకారులు అణగదొక్క బడ్డారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం స్వేచ్ఛగా సుభిక్షంగా ఉందన్నారు. పార్టీలకతీతంగా గవర్నర్ కోటాలో ఆచార్య కోదండరామ్‌ను ఎంఎల్‌సీగా నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు.బహువిద్యా ప్రావీణ్యులు కోదండరాంకు మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తే రాష్ట్రమే కాకుండా దేశమే హర్షిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూతంచలం, యువజన కాంగ్రెస్ నాయకులు ఉపేందర్, భూతం లింగయ్య,ధనియాల శంభయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 27న మండల కేంద్రంలోని శ్రీమాతా జనరల్ హాస్పిటల్ లో శరత్ కంటి వైద్యశాల హనుమకొండ వారిచే నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు డాక్టర్ ఎస్ కె నాగుల్ మీరా అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు డాక్టర్లు అందుబాటులో ఉంటారని అన్నారు మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్న వారికి అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ కార్డు , పెన్షనర్లకు , లకు హెల్త్ కార్డులపై ఆపరేషన్ను చేసి మందులు ఇవ్వబడునని తెలిపారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బందు కృష్ణయ్య నారాయణరెడ్డి తండు సత్యనారాయణ పన్నాల మల్లారెడ్డి గంగరాజు దరిపెల్లి వీరన్న రేణుక తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి శివ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.శుక్రవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.వారి కుటుంబీకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్‌యాదవ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేశ్‌గౌడ్, గ్రామ అధ్యక్షులు విజయ్, లక్ష్మీనారాయణ, రవీందర్ పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి దంపతులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని కనకదుర్గమ్మ దేవి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారిని శాకాంబరిరూపంలో కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు.ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ దంపతులు పాల్గొన్నారు. ఆలయ పూజారి నారగిరి నాధుని రంగబట్టాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మహిళా భక్తులు 108 సార్లు పారాయణం చేశారు.ఈ కార్యక్రమంలో బాచిమంచి వెంకటేశ్వర్లు, అనంతలక్ష్మి,గుండ ఫణికుమారి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, గుండా రమేష్,అరవింద్‌రెడ్డి, కామిశెట్టి వెంకటేశ్వర్లు ,కిరణ్, న్యాయవాదులు కుక్కడపు బాలకృష్ణ,లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు బెంచీలు పంపిణీ చేస్తాం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పాఠశాలకు బెంచీలు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ శక్తి సూపర్ షి జిల్లా కోఆర్డినేటర్ శ్రావ్య సుధీర్‌రెడ్డి అన్నారు.మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరై మాట్లాడారు.అనంతరం వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సొంత నిధులతో బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు సుధీర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, కవితారెడ్డి, నాగరాజు, షరీఫ్ పాల్గొన్నారు.

ఇన్నోవేటర్ అవార్డు బహూకరణ

నవతెలంగాణ-మునగాల

పంచాయతీరాజ్ శాఖ,తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ తరపున ప్రకటించిన లిఇంటింటా ఇన్నోవేటర్‌లి స్టేట్ అవార్డును షేక్ జాఫర్ అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు ఆవార్డును అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకాయల ఉపేందర్,ఎంపీపీ ఎలకబిందు నరేందర్‌రెడ్డి,జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల, పంచాయతీ కార్యదర్శి శ్వేత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మోతికుంట మోడ్రన్ దోబిఘాట్ కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణంలోని పాతబస్తీలోగల మోతికుంట మోడ్రన్ దోభిఘాట్ కమిటీ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దోబిగాట్ కమిటీ అధ్యక్షులు సట్టు బుచ్చిరాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మేనేజర్ దామనూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు యలిజాల శంకర్, పట్టణ నాయకులు జంజరాల పుల్లయ్య, జంజరాల శేఖర్, చిక్కుల శ్రీను, కమిటీ సభ్యులు ఐతరాజు శ్రీను, బాసాని సైదులు, నలపరాజు నరసింహ, అవనగంటి వెంకన్న, మహిళలు సట్టుజానకమ్మ, సట్టు రేణుక, బాసాని రేణుక, సట్టు గాయత్రి, బాసాని కృష్ణవేణి, నలపరాజు లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : పెద్దవూర మండలం లో 75 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కర్యాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజ, ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ లక్ష్మి, ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ కార్యాలయంలో సీఈఓ వెంకట్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అజ్మీర రమేశ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ నగేష్, గ్రామ పంచాయతీ కార్యాలయం లోకార్యదర్శి డాకూ నాయక్, మహిళ సమాక్య కార్యాలయం లో ఏపిఎం విజయ కుమార్ త్రివర్న్ పతాకాలు ఎగుర వేశారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ, కూన్ రెడ్డి విజయ కుమారి, సర్పంచ్ నడ్డి లింగయ్య, ఎంపిటీసి పులిమాల కృష్ణారావు,తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ కార్యాలయంలో తేనెటీ విందు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం తేనేటి విందు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ 200సంవత్సరాల పోరాటం,ఎందరో మహనీయులు త్యాగం పలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. భారత దేశం రాజ్యాంగ విలువలు కాపాడుతూ పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు,జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాలూ మాస్టర్ ఆధ్వర్యం లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా అధికారులు డియంహెచ్ఓ డా.కొండల్ రావు తన పాటలతో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు.ఆయన పాటలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్ లను జిల్లా కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమానికి ఎస్పి.చందన దీప్తి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,అర్డిఓ రవి,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్,డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, జిల్లా అధికారులు హాజరు అయ్యారు.

టీఎన్జీఓఎస్ భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను టిఎన్జిఓఎస్ భవనంలో ఘనంగా నిర్వహించారు.టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రవణ్ కుమార్ జాతీయ పతాకాని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచనపల్లి కిరణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వెల్లంకి మాధవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి, జిల్లా కోశాధికారి మేడి జయరావు,జిల్లా ఉపాధ్యక్షు లు జె. శేఖర్ రెడ్డి, జి. రామచంద్రయ్య,డిఐ రాజు, తిరునగరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలలో శ్రీకృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గల శ్రీ కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి (పోలీస్ శాఖ)ఆధ్వర్యంలో నిర్వహించిన "మదకద్రవ్యాల వ్యసనం, నివారణ" అంశాల పైన చిత్రలేఖనం , ఉపన్యాస పోటీలలో ఆరుష్ గౌడ్ పెయింటింగ్‌లో ద్వితీయ బహుమతి సాధించారు . కాసర్ల బిన్ను ఉపన్యాస పోటీలలో ద్వితీయ బహుమతి సాధించారు. వీరికి శుక్రవారం లో నల్లగొండలోని పోలీస్‌లో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఎస్పీ చందనా దీప్తి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు, విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మట్ట చెన్నయ్య గౌడ్, చైర్మన్ మట్ట సబిత అభినందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు వివిధ కళా రంగాలలో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం ఉరుమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు శ్రీ కస్తూరి చరణ్ ఫౌండేషన్ వారు స్టడీ మెటీరియల్ అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం దూదిగామ స్వామి ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్య యాదవ్, ఉపాధ్యాయులు కే కృష్ణ, ఎస్కే లతీఫ్ పాల్గొన్నారు.

దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



దేవరకొండ అభివృద్దే నా లక్ష్యం అని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని పట్టణంలోని నల్లగొండ రోడ్డులో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణానికి 15 లక్షల రూపాయలతో ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి, చింతకుంట్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో పల్లె దవాఖాన నిర్మాణానికి, కోర్రోని తండాలో 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి వడత్య తండాలో 10 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి, ఘాజీ నగర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో పల్లె దవఖాన భవన నిర్మాణానికి చెన్నారం గ్రామంలో 20 లక్షల రూపాయలతో పల్లె దవఖాన నిర్మాణానికి, గుర్రపు తండా స్టేజి వద్ద ఐదు లక్షల రూపాయలతో బస్ షెల్టర్ వంటి నిర్మాణ పనులకు మొత్తం ఒక కోటి 23 లక్షల రూపాయలతో నిర్మించబోయేటటువంటి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని రానున్న రోజుల్లో నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకువచ్చి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. గత బి ఆర్ ఎస్ పాలనలో దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రానున్న రోజుల్లో దేవరకొండను మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉటుకూరి వేమన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు పంది రుద్రమ్మ శ్రీను, కొర్ర లచ్చి రామ్ నాయక్, ఉప సర్పంచ్ గంధం సురేష్ ఎంపీడీవో బాల్ రాజ్ రెడ్డి, సిరాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, మాజీ ఎంపీటీసీలు బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్ నాయక్, లాలూ నాయక్, కైసర్ ఖాన్, ఈవో వీరబాబు, రాజు నాయక్, మంగ్యా నాయక్ ,సుధాకర్, ఖదీర్, సేవ నాయక్ శ్రీను, జగదీష్, ముస్లిం మత పెద్దలు నజీర్ మౌలానా, జహంగీర్ వివిధ శాఖల అధికారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 20 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణాకేంద్రం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్గొండ పట్టణంలో అతి త్వరలోనే రూ. 20 కోట్లతో విద్యార్థులు, నిరుద్యోగుల కోసం స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని, పట్టణాన్ని వ్యాపార, వాణిజ్య రంగాలలో అభివృద్ధి చేస్తూ పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని ఎస్పీటీ మార్కెట్ లో ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త నాల్ల వెంకటేశ్వర్లు నూతనంగా ఆధునిక హంగులతో నిర్మించిన సాయి కృష్ణ షాపింగ్ మాల్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రికి పట్టణ ప్రజలు వ్యాపారస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి షాపింగ్ మాల్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. వ్యాపార పరంగా దినదినాభివృద్ధి చేస్తామని, కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ యజమాని నాళ్ల వెంకటేశ్వర్లు, ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ అబ్బ గోని రమేష్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బుర్రీ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసిలు పాశం రామ్ రెడ్డి, వంగూరు లక్ష్మయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, ప్రముఖ వ్యాపారస్తులు పారేపల్లి శ్రీనివాస్, ఓరుగంటి శ్రీనివాస్, రేపాల భద్రాద్రి, కందుకూరి మహేందర్, కాసం శేఖర్, కోటగిరి దైవాధీనం, భువనగిరి ప్రభాకర్ ,రంగా, అర్థం శీను ,యమా మురళి, నాంపల్లి నరసింహ, నాంపల్లి భాగ్య, వందనపు వేణు , కర్నాటి విజయ్ కుమార్, ఎం. విజయ్, కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయంలోనూ సమాచార హక్కు చట్టం బోర్డులు కనిపించాలి

నవతెలంగాణ-పెద్దవూర

మండలం లో ని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షులు మూల శేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రతి కార్యాలయం, రైతు భరోసా కేంద్రంలో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలని స్థానిక,తహశీల్దార్ కార్యాలయం,మండలం అగ్రికల్చరల్,వెలుగు ఆఫీస్,మండల అభివృద్ధి కార్యాలయం మండలం విద్యాశాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలీసు స్టేషన్, తదితరకార్యలయాల్లో బోర్డులో పౌర సమాచార అధికారి పేరు హెూదా ఫోన్ నెంబర్, మరియు మొదటి అప్పీలేట్ అధికారి పేరు,హెూదా, ఫోన్ నెంబర్ చిరునామా వివరములు తెలుపూ బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు పాలితులు కనుక ప్రజలకే ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు.ప్రభుత్వ పాలనలో, పారదర్శకతను, పెంపొందించి,వ్యవహారాల్లో గోప్యతను నివారించి ప్రభుత్వ పాలన విధానాలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు పౌరులకు రాజ్యాంగం కల్పించిన అద్భుతమైన అవకాశమే సమాచార హక్కు చట్టమని తెలిపారు.

వృత్తులు ప్రతిబింబించే విధంగా క్యాలెండర్ రూపొందించడం అభినందనీయం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ వృత్తులు ప్రతిబింబించే విధంగా ఉందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే వీరేశం తన నివాసంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్ లో చేనేత ఉద్యమాలు, వృత్తి నైపుణ్యాలు వృత్తి రక్షణ కోసం చేయాల్సిన కార్యక్రమాలు రూపొందించుకోవడం అభినందనీయమన్నారు.తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం చేనేత వృత్తి రక్షణ వృత్తిదారుల సంక్షేమం కోసం బడ్జెట్ లో రూ .1200 కోట్లు కేటాయించాలని, చేనేత పవర్లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు, ఇండ్లు ఇండ్ల స్థలాలు జియో టాక్ వేసి త్రిఫ్ట్ పండు, చేనేత మిత్ర పథకం అందరికీ వర్తింప చేయాలని కోరారు. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, వస్త్రాల నిల్వలను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో ప్రభుత్వమే కొనుగోలు చేసి కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు చిలుకూరి లక్ష్మీనరసయ్య, మాజీ అధ్యక్షులు మూడుదుడ్ల సత్తయ్య, సుధాకర్, బాలిని శ్రీనివాస్, చిట్టిప్రోలు యాదగిరి, నాగరాజు, యాదగిరి, భద్రయ్య, వెంకటేశం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మర్రిగూడ

75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మర్రిగూడ మండలం మేటి చందాపురం (ఇందుర్తి) గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి లక్ష్మీ ప్రసన్న రవి, ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్, ప్రధానోపాధ్యాయులు స్వప్న, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యవర్గ సమావేశం జనవరి 28న శాలిగౌరారంలో జరుగుతున్నాయి. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుంది. అందులో భాగంగా సంఘం నిరంతరం తనను తాను సమీక్షించుకుంటూ ఉంటుంది. అందుకోసం ఈ విస్తృత కార్యవర్గ సమావేశాలు ఎంతగానో దోహదపడతాయి. కావున ఉపాధ్యాయులు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో ఈ సమావేశాల్లో పాల్గొనవలసిందిగా చిట్యాల మండల శాఖ అధ్యక్షులు బొప్పని యాదయ్య ,ప్రధాన కార్యదర్శి ఏశమల్ల నాగయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు .

నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ గుడిసె రాజేశ్వరి నరసింహ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించడం జరిగింది. అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ గూడూరు కృష్ణారెడ్డి, గ్రామ కార్యదర్శి శృతి, వార్డ్ మెంబర్స్ మేరెడ్డి అరుణ, బుంగపట్ల రాజేశ్వరి కందుల బాలేశ్వర్, శంకరి బాలరాజు, కో ఆప్షన్ మెంబర్స్ కనకబోయినరసింహ, కేశ బోయిన రాణి, దేశి రెడ్డి వీరారెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ శ్రీనివాస్, నకరికంటి యాదయ్య, పుల్లమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాసాయిపేటలో నేటి నుండి ఉర్సు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో నేటి నుండి(శనివారం) ఉర్సు ఉత్సవాలు షురూ కానున్నాయి. మాసాయిపేటలోని హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలి దర్గాలో 27 నుండి 28 వరకు రెండు రోజుల పాటు ఉర్సు ఉత్సవాలు జరగనున్నాయి. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా.. 27న గంధం, 28న దీపారాధన నిర్వహించనున్నారు. 28న సాయంత్రం చేపట్టే 'ఖావలీ' ప్రత్యేక పూజలతో ఉర్సు ఉత్సవాలు ముగియనున్నట్లు నిర్వాహకులు ఎండీ యాకూబ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆలేరు నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

రాజపేటలో రేగు ఫౌండేషన్ సహాయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన చెరుకు భీమరాజు కుటుంబానికి రేగు ఫౌండేషన్ ద్వారా 50 కేజీల బియ్యం శుక్రవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రేగు సిద్ధులు, బెడిద కృష్ణ, గౌటేరాజు, ఎర్ర గోకుల జశ్వంత్, పాండవుల బిక్షపతి ,గజ్జల రాజు, సాయి, రాజు, వెంకటేష్, సుధాకర్, అరుణ్, అభయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగు ఫౌండేషన్ వారికి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆలేరు మండలం కొలనుపాక సోమేశ్వర వీధి లో ,శుక్రవారం ప్రాథమిక పాటశాలలో వార్డ్ సభ్యులు గౌండ్లమరము రాజశేఖర్, విద్యావేత్త గాదె సోమిరెడ్డి తో కలిసి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు రజినీ, ఉపాధ్యాయులు నర్సింహులు, పరుషరములు నాగరాజు, గణేష్, సాయి పాల్గొన్నారు.

హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి ఉర్సే షరీఫ్ గ్రంథం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శుక్రవారం, జనవరి 27న హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి ఉర్సే షరీఫ్ గ్రంథం, 28న దీపారాధన, సాయంత్రం ఖావలీ కార్యక్రమం ఉంటుందని మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ యాకుబ్, ఎండి చిన్నబాబు, ఎండి బోలే భాష, ఎండి జాంగిర్ లు తెలిపారు.

నైతిక ప్రమాణాల ద్వారా భారత దేశ గణతంత్ర పరిఢవిల్లుతుంది

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో గణతంత్ర వేడుకల్లో భాగంగా ఉప కులపతి.ఆచార్య గోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ప్రమాణాలు మెరుగుపడటం ద్వారానే గణతంత్ర భావన , సార్వభౌమాధికారం తో భారత్ ముందుకు సాగుతుంద న్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం ద్వారా మానవ వనరుల అభివృద్ధితో పాటు స్పృహ కలిగిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు తమకు అందిన సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని భవిష్యత్తును మలుచుకోవాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం విశ్వవిద్యాలయ అభివృద్ధికి సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, పాలకమండలి సభ్యులు ఆచార్య అంజిరెడ్డి, ఆచార్య ఆకుల రవి, డా శ్రీదేవి, డా ప్రేమ్ సాగర్, డా మద్దిలేటి, ఆచార్య వసంత, డా మిరియాల రమేష్, డా దోమల రమేష్, డా హైమావతి డా లక్ష్మీప్రభ, డా మారం వెంకట రమణారెడ్డి, డా తిరుమల తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

నవతెలంగాణ-నల్గొండటౌన్

ఎందరో త్యాగాలు పోరాట ఫలితంగా సాధించుకున్న స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు.75వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఈసందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాజ్యాంగానికి భిన్నంగా పాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజల్లోకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి టి వెంకటేశ్వర్లు, డాక్టర్ తోట నరసింహ చారి నాయకులు ముండ్ల ముత్యాలు లెనిన్ ఎస్.కె మదర్ , పానం వెంకటేశ్వర్లు పాండరీ, తదితరులు పాల్గొన్నారు..

నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు పులగళ్ళ కృష్ణ, గౌరవ అధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి రంగాపురం అభిషేక్,ఉపాధ్యక్షులు యాదగిరి, రంగాపురం ప్రవీణ్, కుమార్, ప్రచార కార్యదర్శులుగా శిరిపంగ శివ, నల్ల ముఖేష్, కార్యవర్గ సభ్యులుగా స్వామి, మహేందర్, మైసయ్య ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మైలారం జంగయ్య, మాజీ ఎంపిటిసి మైలారం రామకృష్ణ, మందాల రామస్వామి, ఊట్ల రమేష్, నరసింహ, రాజు, రామకృష్ణ ఉన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లాలో అధికారులు, నాయకులు శుక్రవారం జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. కోర్టు భవనంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అద్వకేట్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో సీఈవో ప్రేమ కరణ్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ బండ నరేందర్రెడ్డి, ఇంచార్జ్ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ రవి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ చందనా దీప్తి పోలీస్ గౌరవ వందన స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో బొల్లారం బిక్షపతి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరెంట్ లచ్చు నాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు.కార్యక్రమంలో డిసిహెచ్ మాతృనాయక్, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో జెడిఏ శ్రావణ్ కుమార్ జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కార్యదర్శి బాలమ్మ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కట్ట నాగయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ సత్యనారాయణ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శంకర్, సందీప్ రెడ్డి, ఏఎస్ఐఐ ఎంఎం రాజు, సిబ్బంది పాల్గొన్నారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ నాగ దుర్గ ప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు , సిబ్బంది పాల్గొన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై కంచర్ల భాస్కర్రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. ఎండిఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనిమదే సుమన్ సిబ్బంది పాల్గొన్నారు. బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి జాతీయ జెండా. ఎగరవేశారు.బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీందర్ కుమార్ నాయక్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్ల బోతు భాస్కరరావు మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మెన్ గోలి అమరేందర్రెడ్డి జాతీయ జెండాను. ఎగరవేశారు. గుత్తా సుఖేందర్ రెడ్డి నల్గొండ క్యాంప్ కార్యాలయములో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి జాతీయ పతకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమములో స్థానిక కౌన్సిలర్ యామ కవిత దయాకర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనం వెంకన్న, మాజీ ఎంపీపీ దైద రజిత వెంకట్ రెడ్డి, నాయకులు నాగులవంచ వెంకటేశ్వర రావు , శ్రీరామదాసు హరికృష్ణ,కంచరకుంట్ల గోపాల్ రెడ్డి, అయితాగాని స్వామి గౌడ్ లింగ స్వామి, మునాసు వెంకన్న ,సైదులు,ప్రభాకర్,అమరేందర్, రాం ప్రసాద్ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతినెల జీతం పేద ప్రజలకు పంచుతా

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రానున్న రోజుల్లో ప్రభుత్వ విప్పుగా, శాసనసభ్యులుగా వచ్చే వేతనంని ఆలేరు నియోజకవర్గంలో నిరుపేద ప్రజలకు పంచుతానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు.75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి జీతంతో పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, పెండెం విజయ భవాని, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, సామల లలిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మోత్కుపల్లి జ్యోతి, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో 26 జనవరి సందర్భంగా మున్నూరు కాపు సంఘం నందు జెండా ఆవిష్కరణ, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ జండా ఆవిష్కరణ నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎలగల అంజయ్య, కోశాధికారి పత్తి రాములు, యేలుగల కుమారస్వామి, మైదం ఆంజనేయులు, తోట బాలరాజు, పగడాల రాంబాబు, జంగిటి యాదగిరి, లక్కాకుల ఉప్పలయ్య , ఆకుల సత్యనారాయణ ,గాండ్ల రమేష్, సోమిశెట్టి మహేందర్, పూల వేణు, వెలగల మహేందర్, పంతం కృష్ణ ,అల్లం భుజ లింగం, పగడాల శీను, ఆకుల సురేందర్ ,తోట రాము, ఎలగల భూపాల్ ,తోట నారాయణ, సుంకరి కృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాశరావు, మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, వ్యవసాయ కార్యాలయంలో ఏడిఏ వెంకటేశ్వరరావు, విద్యుత్తు కార్యాలయంలో ఏడి సూర్యా నాయక్, ప్రభుత్వ , ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జెండా ఆవిష్కరించారు.మిట్టయిలు పంచరు.

ఊరికి సేవ చేయడం అభినందనీయం

నవతెలంగాణ-వలిగొండరూరల్

పుట్టి పెరిగిన సొంత ఊరు కోసం జిట్టబోయిన మల్లేశం పద్మ దంపతుల సౌజన్యంతో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జిట్టబోయిన మల్లేశం పద్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు కబడ్డీ క్రీడాకారులకు టీ షర్ట్ లు, లైబ్రరీకి 118 బుక్కులు పంపిణీ చేశారు.అలాగే అంబటి గంగమ్మ జ్ఞాపకార్థం10వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారులు అంబడి సత్తయ్య,శ్రీను,గిరి సౌజన్యంతో పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ లక్ష్మమ్మ బాలయ్య ఎంపీటీసీ సామ రాంరెడ్డి ఉప సర్పంచ్ కట్ట సత్తయ్య కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె రసూల్ పులిపలుపుల రాములు గౌడ్ ఎస్ఎంసి చైర్మన్ బత్తుల గంగారాం జిట్టబోయిన అశోక్.హరీష్. కుమార్.కృష్ణకాంత్.అంబటి అంజయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాహితీవేత్త కూరెళ్ల విఠలాచార్యను వరించిన పద్మశ్రీ

నవతెలంగాణ-రామన్నపేట

తనసొంత ఇంటినే గ్రంథాలయంగా మలిచి సాహితి సేవను నిర్వహిస్తున్న రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను పద్మశ్రీ అవార్డు వరించడంతో వెల్లంకి గ్రామ ప్రజలు హర్షతిరేకలు వ్యక్తం చేశారు. దేశప్రధాన మంత్రి నరేంద్రమోదీ మన్‌కీ బాత్‌లో కార్యక్రమంలో కూరెళ్ల విఠలాచార్య ను ప్రశంసించారు. ఈ పద్మశ్రీ పురస్కారాన్ని కూరెళ్ళ మార్చ్ నెలలో రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోనున్నారు.

ఇది పల్లెకిచ్చిన పురస్కారం..

దేశ అత్యున్నత పద్మశ్రీ అవార్డు పల్లెకు ఇచ్చిన పురస్కారమని కూరెళ్ల విఠలాచార్య అన్నారు. పద్మశ్రీ పురస్కారం వరించిన సందర్భంగా శుక్రవారం ఆయన స్పంధించారు. తాను బాల్యము నుండి పల్లెల్లోనే నివాసం ఉంటూ పల్లె జీవనం గడుపుతున్నానని తెలిపారు. కడకు నాదేహం కూడా పల్లెల్లోనే కలిసిపోతుందని తెలిపారు. తన చిన్నతనంలో నేను పుట్టిన నిర్నేముల గ్రామంలో కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడనన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సత్కారం..

భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్యంలో విషిష్ఠ సేవలను గుర్తించి డా. కూరెళ్ళ విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా శుక్రవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆయన స్వగృహంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నాయకులు కూరెళ్లను ఘనంగా సన్మానంచి అభినందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గ్రంథాలయ చైర్మన్ కూరేళ్ళ నరసింహ చారి, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, ఎంపిటిసి ఎర్రోళ్ళ లక్ష్మమ్మ, నాయకులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, గాదె నరేందర్, గొరిగె సోములు, కందుల హనుమంతు, బర్ల బాబురావు, ఆవనగంటి నగేష్, స్వామి, పిట్టల శ్రీనివాస్, పల్లె సత్యం పాల్గొన్నారు.